# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 29 జనవరి 2024 16 పేజీలు


## సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు



2లో...



2లో..

### కొండగట్టు అంజన్న దుకాణాల టెండర్లపై

# కోటి అనుమానాలు..?

**కొండగట్టులో కాకుండా కరీంనగర్‌లో నిర్వహణ పై ఒత్తిళ్ళు..?**

**అధికారుల తీరుపై పలు అనుమానాలు**

మల్యాల, ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో దుకాణాల వేలం హక్కులపై భక్తులు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆయా దుకాణాలకు సంబంధించి వేలంతో ఈ టెండర్‌కు సంబంధించిన వ్యవహారంపై ఇప్పటికే పాత, కొత్త టెండర్ దారులు ఓ కమిట్‌మెంట్ కు వచ్చినట్లు భక్తులు ఆరోపిస్తున్నారు.



### ప్రజాస్వామ్యబద్ధంగా పని చేస్తూ ఆదర్శవంతమైన జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలి

**రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తూ ఆదర్శవంతమైన జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌లతో కలిసి జిల్లా, డివిజన్ అధికారులతో సమీక్షించారు. 2లో..

### సిరిసిల్ల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

2లో...



- స్థానికంగానే ఉంటా, ఎక్కడికి పోను
- అసత్య ప్రచారాలను నమ్మొద్దు
- ఎన్నికల్లో ఓడిపోయినా జోష్ తగ్గలేదు
- ఇది స్పీడ్ బ్రేకర్స్ మాత్రమే
- మనకు మూడో వంతు స్థానాలు వచ్చాయి
- కాంగ్రెస్ నాయకులు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు
- సిరిసిల్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వసమావేశంలో ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త: సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, స్థానికంగానే ప్రజలకు అందుబాటులో ఉంటానని, నేనెక్కడి పోనని ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.

### గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే

# రాష్ట్ర అభివృద్ధి

**మంచి నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం**

**చిగురుమామిడి మండలంలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రి**

**సర్పంచుల పదవీకాలం 31న ముగుస్తుంది**

**ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్, ప్రభాతవార్త: గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



2లో..

## ప్రజాస్వామ్యబద్ధంగా పని చేస్తూ ఆదర్శవంతమైన జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలి

మొదటి పేజి తురువాయి..

ముందుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అమలు చేయడంలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉంటుందని, మంత్రి ఆదేశాల మేరకు విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్యారెంటీ పథకాలపై దరఖాస్తులు స్వీకరించి, వంద శాతం ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులతో జిల్లా అధికారులు భోజనం చేయడం వల్ల ఆహార నాణ్యత మెరుగు పడిందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పక్కా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తున్నామని అన్నారు. లాభదాయక పంటలైన ఆయిల్ పామ్, కూరగాయల సాగువైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని అన ఆనరు. ప్రజావాణి కార్యక్రమాన్ని డివిజన్ల వారీగా నిర్వహిస్తూ ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలుచేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా నడుస్తున్నదని, ఇప్పటి వరకు 10 కోట్ల పైగా జీరో టికెట్లను జారీ చేశామని, మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం పథకం ఉపయోగపడుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలులో వచ్చే సమస్యలను పరిశీలించి, వాటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు బస్సులో ప్రయాణించారని, ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనబరిచిన పెద్దపల్లి జిల్లా అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని మంత్రి పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి పెంచడం వల్ల మన జిల్లాలో 1400 పైగా రోగులు ఇప్పటి వరకు లబ్ధి పొందారని అన్నారు. విద్య, వైద్య రంగాలపై కలెక్టర్ ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యవసాయ శాఖలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా అవగాహన కల్పించాలని, రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంఒల మరెక్కడా లేని విధంగా సాంస్కృతిక చరిత్రను చాటి చెబుతూ జిల్లా కలెక్టరేట్లో మ్యూజియం, అదేవిధంగా ఉద్యోగుల కోసం లంచ్ రూమ్‌లు, గ్రంథాలయ ఏర్పాటు చేసిన కలెక్టర్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా అధికారుల కోసం రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పని చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ధర్మారం మండలంలోని నర్సింగాపూర్, ఖిలవనపర్తి గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ మిగులు భూమిని పేదలకు పంచాలని కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్పి నీటి విడుదల సరిగ్గా జరగడం లేదని, రైతుల పంటలు ఎండిపోకుండా అవసరమైన మేర నీటి విడుదల ప్రణాళికబద్ధంగా చేయాలని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ స్థానికంగా కార్పొరేషన్ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని కోరారు. డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్ నిధులు జిల్లాకు మాత్రమే లభించేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యూజియం, గ్రంథాలయం, లంచ్ రూంలను మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో జడ్పి సిఈవో శ్రీనివాస్, డిఆర్‌డిఓ శ్రీధర్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, మంథని ఆర్డీఓ కార్యాలయం అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ తూము రవీందర్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రమాకాంత్, డిపిఓ చంద్రమౌళి, డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్అండ్‌బి ఈఈ, డిపిఆర్ఈ, వివిధ శాఖల జిల్లా, డివిజన్ అధికారులు తదితరులున్నారు.

### కొండగట్టు అంజన్న దుకాణాల టెండర్లపై

## కోటి అనుమానాలు..?

మొదటి పేజి తురువాయి..

కొండగట్టులో ఇప్పటికే ఆధిపత్యం చెలాయిసన్తూ కొంతమంది నాయకులతో పాటు దేవుడు సొమ్మును కాజేయడానికి కొందరు సిండికేట్ గా మారి చేతులు కలిపి ఈ టెండర్లకు కూడా తమ ఆధీనం లోకి తీసుకోవాలని కుట్ర పన్నుతున్నట్లు బహిరంగం గానే చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా కొండగట్టు శ్రీ అంజన్న స్వామి భక్తులు విశ్వాసాలకు కాకుండా కొండగట్టు టెండర్లను కొంత మంది వ్యక్తులు తాము సూచించిన విధంగానే తమ స్వలాభం కోసం టెండర్ ప్రక్రియను తమకు అనుకూలంగా జరపాలని ఆదేశించిన మేరకే ఈ విధమైన చర్యలు తీసుకున్నట్లు భక్తులు చర్చించుకుంటున్నారు. కొంత మంది ఆధిపత్యం వల్ల కొండగట్టులో కాకుండా కరీంనగర్ అసిస్టెంట్ కమీషనర్ కరీంనగర్ కార్యాలయంలో జరిపించి తమకు లాభం చేకూర్చించే విధంగా వ్యూహం పన్నినట్లు తెలిసింది. కొండగట్టులో 13 రకాల వ్యాపారాలకు సంబంధించిన ఆలయ అధికారులు చేసిన ప్రకటన ప్రజా సమాచారం లోపించడం తో పాటు కొంత మంది చెప్పుచేతుల్లో ఉండడం వలన ఈ టెండర్లను గతంలో కాకుండా కొంత మంది ఒత్తిడి వల్లనే గత్యంతరం లేక కరీంనగర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడంపై పలు సందేహాలు అనుమానాలకు తావిస్తోంది కాగా సమాచారం సంబంధిత అధికారులతో పొందిన సమీప బినామీ కాంట్రాక్టర్లు ఆలయానికి సంబంధించిన ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ అధికారులను తమ చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు వినియోగించడం కూడా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కాగా ఆలయంలో నిత్యం తిరిగే కొంత మంది వ్యక్తులు అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ వారిని చేతిలో పెట్టుకుని ఈ నాటకానికి వారే డైరెక్షన్ ఇచ్చినట్లు భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కొండగట్టులో పలు అవకతవకులతో పాటు అవినీతి జరుగుతుందన్న ప్రచారం ఉండగా తాజాగా అధికారులు నిర్వహిస్తున్నటువంటి టెండర్లను సాక్షాత్తు కొండగట్టు ఆంజనేయ స్వామి వేదిక కాకుండా కరీంనగర్ లో నిర్వహించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ టెండర్ల కోసం తాజా, మాజీ లీడర్ తో పాటు పలువురి కాంట్రాక్టర్లు కూడా రింగ్ చేసుకుని దానికి తోడుగా కొంత మంది వ్యక్తిత్వ కూటమిగా ఏర్పడి తమ అధిపత్యాన్ని చెలాయించి, ఆలయంలో కొంత మందితో చేతులు కలిపి కొండగట్టు ఆలయాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి వారికి సహకరిస్తున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు. కొండగట్టు అభివృద్ధి ని మరిచి ఆలయంలో తమ అధిపత్యం ప్రాతినిధ్యం పాల్పడేందుకు కొంత మంది రింగ్ చేసుకుని ఆలయ ఆదాయాన్ని సొమ్ము చేసుకోవడానికి గుత్తేదారులుగా అవతారాలు అవలంభించి తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని అధికారులపై ఒత్తిడి చేయడం వలనే కొండగట్టులో జరగవలసిన టెండర్లు కరీంనగర్‌లో జరిపిస్తున్నట్లు కూడా భక్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేకించి కొండగట్టులో జరుగుతున్న అవకతవకలు, పలువురి అధిపత్యం అధికారుల నిర్లక్ష్య ధోరణిపై విచారణ జరిపించి భక్తుల మనో విశ్వాసాలను కాపాడాలని కోరుతున్నారు.

**పారదర్శకంగా నిర్వహించడానికి కరీంనగర్ లో.....** కొండగట్టు ఆలయ ఈవో వెంకటేష్.... కొండగట్టులో గతంలో జరిగిన పరిణామాల దృష్ట్యా అధికారులు, సిబ్బంది సూచన మేరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా టెండర్లను నిర్వహించడానికి కరీంనగర్ లో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ఎటువంటి అనుమానాలకు తావులేదని, పూర్తి కట్టుదిట్టమైన చర్యలతో టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సిరిసిల్ల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

మొదటి పేజి తురువాయి..

ఆదివారం సిరిసిల్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. జరిగిన ఎన్నికల్లో 14 నియోజకవర్గం సీట్లు స్వల్ప ఓట్లతోనే ఓడిపోయామన్నారు. మనకు మూడో వంతు స్థానాలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి మనకు కేవలం 1.8 శాతం ఓట్ల తేడా అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తామని, వారికే తెలియదన్నారు. అనేక మోస పూరిత హామీలు ఇచ్చారని అన్నారు. 420 హామీలు ఇచ్చి అధికారంలో కూర్చున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, నిన్నటికి 50 రోజులు గడిచిందన్నారు. గ్రామాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం కంటె కేసీఆర్ ఉంటే బాగుండేదని కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతు బంధు వారం రోజుల్లో 73 వేయిల కోట్లు బ్యాంకులో జమా చేశామన్నారు. ఆటో డ్రైవర్‌లు ఈఎంఐ కట్టుకునే పరిస్థితి లేదని, ఆర్టీసీ బస్సుల కొరతతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్సులను ఎక్కువగా పెంచాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తాము నిర్మాణాత్మక ప్రతిపక్షంలో ఉంటామనీ, దానిలో కూడా రాణిస్తామని అన్నారు. కేసీఆర్ లాంటి గొంతు భారత దేశంలోనే ఎవరికి లేదన్నారు. గులాబి జెండా కనబడకుండా చేస్తామని బుడ్డరఖాన్ మాట్లాడితే ఊరుకోమని, నాగుపాములై కాటేస్తాం జాగ్రత్త అన్నారు. రైతులకు భరోసా కింద క్వింటాలుకు రూ. 500 వందులు ఇస్తామన్నారని, ఇవ్వకపోతే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంను ఊచకకోత కోస్తారని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తులం బంగారం ఇస్తామని అధికారంలోకి వచ్చారని, దేశంలో ఉచితంగా రైతులకు కరెంట్ ఇచ్చింది కేవలం కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చకపోతే 39 మంది ఎమ్మెల్యేలతో ప్రభుత్వాన్ని నిర్బంధిస్తామన్నారు. ప్రతి కార్యకర్త నాయకుడేనని,ఒక్క నాయకుడు పోతే వంద మంది నాయకులను తయారు చేసుకుందామని, ఆ బాధ్యత నాదే అన్నారు.ప్రజలకు రెండు సార్లు అధికారం ఇచ్చారని, ఎవరూ కూడా తప్పుగా మన పార్టీ గురించి మాట్లాడుకోవద్దన్నారు. తప్పు నాదే కావచ్చు, కానీ సరి చేసుకోని, ముందుకు పోదామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల కోరకు పోరాటం చేయాలన్నారు. ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చైతన్యపరచాలన్నారు. రానున్న రోజుల్లో 100 స్పీడ్‌తో అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. బండి సంజయ్ అధికారంలో ఉండి ఒక్క బడి, గుడి కూడాల తేలేదన్నారు. నేతన్న, గీతన్నకు ఒక్క పని కూడా చేయలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఒక్కసారి కూడా పాల్గొన లేదన్నారు. మా ప్రభుత్వంలో యాద్రాదిలో బ్రహ్మాండగా గుడి కట్టుకున్నామన్నారు. కార్యకర్తలు ప్రజల్లోకి కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న మోసపూరిత పనుల పై ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీని ఆపాలంటే కాంగ్రెస్ పార్టీకి శక్తి లేదని, కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు ఫెవికాల్ బంధమని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేలిందన్నారు. ప్రతి కార్యకర్త గ్రామాల్లోకి వెళ్లి,ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రయత్నం చేయలని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు

మొదటి పేజి తురువాయి..

**- సిఎంకు లేఖ రాసినా స్పందన లేదు**

**- బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది**

**- తక్షణమే జిపిలకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి**

**- రాష్ట్ర ప్రభుత్వం తీరుపై బండి సంజయ్ ఆగ్రహం**

**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో కేంద్ర నిధులతో సర్పంచులు నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను కూడా ప్రారంభించకుండా సర్క్యులర్లు జారీ చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా జిల్లాలో రాచరిక పోకడలతో సర్పంచులను తీవ్ర ఇబ్బందుల పాల్జేస్తోందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో సర్పంచులుగా పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రారని, కాంగ్రెస్ నుండి ఎవరైనా పోటీ చేసిన గెలిచే పరిస్థితి కూడా ఉండదని అన్నారు. ఆదివారం కోహెడ మండలం తంగళ్లపల్లిలో పర్యటించిన బండి సంజయ్ కుమార్ నాయకుల విజ్ఞప్తి మేరకు కేంద్ర నిధులతో నూతనంగా నిర్మించిన తంగళ్లపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సర్పంచుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని, కానీ గ్రామపంచాయతీ(జిపి)లకి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం బిల్లులకు నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందన్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసి కొందరు, ఆస్తులమ్మి, అప్పులు చేసి కొందరు సర్పంచులు పనిచేస్తే పైసలు రాక ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి ఒక్కో సర్పంచ్ రూ.కోటి, రెండు కోట్లు విలువైన పనులు చేశారని తెలిపారు. కనీసం ఆ పనులకు సంబంధించి ఎంబి రికార్డుల్లోకి కూడా ఎక్కియడం లేదన్నారు. ఊరికి సర్పంచుగా ఉన్న వ్యక్తిని ఇట్లా ఇబ్బంది పెడుతుంటే, రాబోయే ఎన్నికల్లో సర్పంచులుగా పోటీ చేయడానికి కూడా ఎవరు ముందుకు రాని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాళ్లను పట్టించుకోవడం లేదన్నారు. ఇట్లనే పరిస్థితి ఉంటే కాంగ్రెస్ నుండి పోటీ చేయడానికి కూడా ఎవరు ముందుకు రారన్నారు. పోటీ చేసినా గెలవరనే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. ఇంకా దుర్మార్గమేమిటంటే కేంద్ర నిధులతో కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాలను నిర్మిస్తే వాటిని ప్రారంభించడానికి కూడా వీల్లేకుండా సర్క్యులర్లు విడుదల చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. దేశంలో, తెలంగాణలో ఎక్కడాలేని సర్క్యులర్లు ఈ జిల్లాలోనే ఇవ్వడం ఏమిటన్నారు. కేంద్ర నిధులతో బిల్డింగ్ కడితే ఆ సర్పంచ్ హయాంలో కట్టారనే పేరు వస్తుందనే ఆశ పడటం సహజం కాఈన వాటిని ప్రారంభించకుండా ఇబ్బంది పెడతారా? గత ప్రభుత్వం ఏ విధంగా రాచి రంపాన పెట్టిందో కరీంనగర్ జిల్లాలో మళ్లీ అనేక కక్ష సాధింపు చర్యలు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో రాచరికం మొదలైందని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. సర్పంచుల పదవీకాలం మరో రెండు, మూడు రోజుల్లో పూర్తి కాబోతుందని, దయచేసి వారి హయంలో నిర్మించిన పంచాయతీ భవనాలను ప్రారంభించుకునే అవకాశం ఇవ్వండన్నారు. సర్పంచులకు ఇవ్వాల్సిన రూ.18వందల కోట్లకుపైగా బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విపక్షాలు నిర్మాణాత్మక సలహాలిస్తే పరిగణలోకి తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వాటిని విమర్శలుగా భావించి ఎదురుదాడి చేస్తే కాంగ్రెస్ తవ్వకున్న గోతిలో ఆ పార్టీ నేతలు పడటం ఖాయమనే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి

మొదటి పేజి తురువాయి..

ఆదివారం చిగురుమామిడి మండలంలో పలు గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు ప్రారంభోత్సవాలు, సీసీ రోడ్లకు, పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. సీతారాంపూర్ గ్రామంలో రూ.20లోల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించి అనంతరం రూ.5కోట్ల వ్యయంతో సీతారాంపూర్ నుండి పర్లపల్లి వరకు నిర్మించనున్న రోడ్డు పనులకు రూ.1.60 కోట్లతో రామంచ నుండి ముదిమాణిక్యం వరకు నిర్మించబోయే పంచాయతీ రాజ్ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.20లక్షల వ్యయంతో గునుకుల పల్లె గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం, ఇందుర్తి నుండి ఓబులాపూర్ వరకురూ కోటి 60లక్షలతో నిర్మించబోయే రోడ్డు పనులకు శంకుస్థాపన, చిన్న మూల్కనూరులో రూ.5లక్షలతో నిర్మించనున్న యాదవ సంఘ భవనానికి శంకుస్థాపన, ఇందుర్తి గ్రామంలో పల్లె దవాఖాన భవనమును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గత 5 సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పడ్డ కష్టానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సర్పంచ్ ఎన్ని ఇబ్బందులు ఉన్నా గ్రామాన్ని పట్టుకొని అభివృద్ధి లక్ష్యంగా పని చేశారన్నారు. వచ్చే వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఏ బంధువులు ఉన్నా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్, ఎంపీపీ కె.వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి గీకురు రవీందర్‌రావు, పంచాయతీరాజ్ డీఈఈ రవి ప్రసాద్, తహసిల్దార్ నరేందర్, ఎంపీడీఓ నరసయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రతినిధులు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే వెలసిన టేలా

### చందుర్తి మండల కేంద్రంలో అనుమతి లేకుండా ఏర్పాటు

**చందుర్తి, ప్రభాతవార్త:**

చందుర్తి మండల కేంద్రంలో అనుమతి లేకుండా శనివారం రాత్రికి రాత్రే ప్రధాన రహదారిపై టేలాను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా హడావుడిగా రోడ్డుపైన హెయిర్ కటింగ్‌కు సంబంధించిన టేలా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని ఆనుకొని రోడ్డుపైన అనుమతి లేకుండా టేలాను ఏర్పాటు చేయడంతో ఆదివార ఉదయం మండల ప్రజలు అవాక్కయ్యారు. చాలామంది గ్రామంలో రోడ్లపైన టేలాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తూ ఉండగా, అధికారులు అడ్డుకుంటున్నారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన టేలాను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమైనా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన టేలా కోసం ఎలాంటి అనుమతి తీసుకోలేదని, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన టేలాను తొలగిస్తామని కార్యదర్శి అన్నారు.



# భూమి, ఆకాశం ఉన్నంత వరకు అంబేద్కర్ కీర్తి, ప్రతిష్టలు నిలిచి ఉంటాయి

### ప్రపంచ మేధావి అంబేద్కర్ - భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్నింటిలో ప్రసిద్ధి గాంచినది

### రాష్ట్ర ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల బాబు

### మంత్రి, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

భూమి, ఆకాశం ఉన్నంత వరకు అంబేద్కర్ కీర్తి, ప్రతిష్టలు నిలిచి ఉంటాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పెద్దపల్లి మండలం కుర్మపల్లిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే విజయ రమణా రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్యం నుంచి వివక్షను ఎదుర్కొంటూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావని అని కొనియాడారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్నింటిలో ప్రసిద్ధి గాంచినదని అన్నారు. సమాజంలో అస్పృశ్యతను నివారించడం నుంచి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేటి మహేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ బేగరి రాజు, రాష్ట్ర నాయకులు మైజ రాజేష్, మేడి మహేష్, బాపనపల్లి ప్రమోద్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం, దొమ్మటి సదానందం, కాంపల్లి సతీష్, మటూరి దుర్గయ్య తదితరులున్నారు.

# దేశాభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యం

### తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన దోపిడే లక్ష్యంగా సాగింది

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ అధికారంలో ఇంకా ఉన్నామనే భ్రమలో కెటిఆర్ మాట్లాడుతున్నాడని ఆరోపించారు. 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన దోపిడే లక్ష్యంగా సాగిందని పేర్కొన్నారు. కెటిఆర్ నియోజక వర్గాలు తిరుగుతూ ప్రజలను పక్కదారి పట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిండని అన్నారు. పేపర్, సోషల్ మీడియాలో స్టంట్ కోసం కెటిఆర్ ఆటోలో తిరుగుతూ ప్రయాణాలు చేస్తున్నాడని ఫైర్ అయ్యారు. ధనార్జనే ధ్యేయంగా పరిపాలన సాగించి, ఇప్పుడు ఆటో వాలాలకు మద్దతు ఉన్నామంటే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరు అని అన్నారు. యువతను నిరుద్యోగులుగా మార్చింది బిఆర్ఎస్ అని అన్నారు. కాంగ్రెస్, బిజెపి ఒక్కటే అని అనడం సిగ్గుచేటని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో వాలాలను ఆదుకునే దిశగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నేరెళ్ల నరసింగం గౌడ్, రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, జిల్లా సేవాదల్ నాయకులు రంగు చంద్రయ్య, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డం మధూకర్, జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్, యూత్ నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# పూసాల మాజీ సర్పంచ్ గట్టయ్య మృతి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



పూసాల గ్రామ మాజీ సర్పంచ్, స్వప్న కాలనీ నిర్మాణ బిల్డర్, ఐపిఎస్ స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు మాటేటి గట్టయ్య గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. గత మూడు రోజుల క్రితం గుండెపోటుకు గురికావడంతో కరీంనగర్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. చికిత్స జరుగుతుండగానే, బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అతని ఆరోగ్యం మరింత క్షీణించింది. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. గట్టయ్య మృతి పట్ల పూసాల, స్వప్న కాలనీ, సుల్తానాబాద్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కెటిఆర్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గొడిసెల దేవయ్య గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించగా, అతని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ పక్షాన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే కెటిఆర్ అందజేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, టెస్కాబ్ చైర్మన్ బొంకూరి రవీందర్ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానస, సర్పంచ్ గొడిసెల నీరజ, ఎంపిటిసి పుర్మాని కనకలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు కర్ని బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, మోతు మహేష్ యాదవ్, రామ్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**


తంగళ్ళపల్లి మండలం చింతలఠాన గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ హాజరై విజేతలకు ట్రోఫీ, నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు. యువత ప్రభుత్వానికి అండగా ఉండి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్స రాములు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం మధూకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు సాయి ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు గుగ్గిళ్ల భరత్ గౌడ్, సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, చరణ్ యాదవ్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# అటవీశాఖ ఆధ్వర్యంలో థీమ్ పార్కుల అభివృద్ధి

**నాగార్జునసాగర్, జనవరి 28, ప్రభాతవార్త:**

ఆకాశాన్ని కారు మబ్బులు కమ్మేస్తుంటూ ఆ అందం వర్ణించరానిది. అటవీ ప్రాంతం, పచ్చని వృక్షాలు, పక్షుల కిలకిలరాగాలు, జంతువుల అరుపులు, నెమళ్ల కురువిప్పిన నాట్యంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు పర్యాటకులను ఆకట్టుకున్నాయి. ఉల్లాసంగా గడిపేందుకు సరికొత్త థీమ్‌లతో అర్బన్ పార్క్ అధికారులు అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. కృష్ణమ్మ అందాలను వీక్షించేందుకు అటవీశాఖ వ్యూపాయింట్‌ను ఏర్పాటు చేస్తోంది. నాగార్జునసాగర్ డివిజన్ నుంచి దిగువన వున్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు చర్యలు తీసుకుంటుంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నెల్లికల్ బీట్‌లో 250 ఎకరాల్లో రూ. 1.5కోట్లతో అర్బన్ పార్కును ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి.




### ట్రిప్పుకు రూ. వెయ్యి నుంచి రూ. 1500

అడవిలో సఫారీ చేసేందుకు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 6.30 ని.ల వరకు గంట చొప్పున సమయం కేటాయించారు. పర్యాటకులు అటవీ అందాలను వీక్షించేందుకు సఫారీ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఒక ట్రిప్పులో 8 నుంచి 10 మంది వెళ్లనున్నారు. ఇందుకు 10 కి.మీ పరిధికి రూ. వెయ్యి చార్జీ అవుతుండగా 24 కి.మీ పరిధిలో పర్యటించేందుకు రూ. 1500 చార్జీలుగా ఉంది. అడవిలో వివిధ రకాల జంతువులు కనిపిస్తున్నాయని పర్యాటకులు పేర్కొన్నారు.



## నేత్రదాత రాజేశం సంస్మరణ సభ



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల గ్రామానికి చెందిన నేత్రదాత స్వాతం రాజేశం సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు అవయవ, శరీర, నేత్ర దానాలపై అవగాహన కల్పించారు. నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు, కోడలు వెంకటేశ్వర్లు విజయ లక్ష్మి, శ్రీనివాస్ పద్మ, కృష్ణమూర్తి, అనసూయ, సత్యనారాయణ, స్వప్నలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందించిన పత్రం, సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, సంతోష్ అభినందనలు తెలిపారు.

## గాలన్న కుటుంబాన్ని పరామర్శించిన ఉద్యమ నాయకులు



**ఓదెల, ప్రభాత వార్త:**
చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ భర్త, తెలంగాణ ఉద్యమ నాయకుడు గాలన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి స్వస్థలం సైదాపూర్ మండలం వెంకటేశ్వర పల్లిలో వారి కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పరామర్శించి, గాలన్న మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారితో పాటు కోట సత్యనారాయణ రెడ్డి, సతీష్ యాదవ్, సమ్మయ్య, వెంకట్ రెడ్డి, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:**
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని నాలుగో వార్డుకు చెందిన పంగ మల్లారెడ్డి అమ్మమ్మ వెల్లి ఈదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ్మాగౌడ్, ఆపార్టీ నాయకులతో కలిసి హాజరై ఈదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం రూ. 5వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆమె వెంట పార్టీ గ్రామశాఖ కార్యదర్శి చిరగోని శ్రీశైలం, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, పాలసంగం చైర్మన్ మారగోని యాదయ్య, నాయకులు గడ్డం సత్తిరెడ్డి, దేశబోయిన బిక్షమయ్య, ఉంగరాల పటేల్, బుచ్చిరెడ్డి, కాటం సత్తయ్య, గుర్రం జంగయ్య, కర్నాటి అంజిరెడ్డి, బొంతల నరేందర్, చిరగోని శ్రీశైలం తదితరులు ఉన్నారు.



## యువకుల రక్తదానం



**కోరుట్ల, ప్రభాతవార్త**
మానాల గ్రామానికి చెందిన సిద్దపెల్లి నర్సవ్వ అనే వృద్ధురాలు శస్త్రచికిత్స నిమిత్తం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్ప త్రిలో చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు బీ-పాజిటివ్ రక్తం అవసరమని పట్టణానికి చెందిన సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు సమాచారం అందించగా పట్టణానికి చెందిన నవతేజ, పోసానిపేట్‌కు చెందిన ప్రమోద్‌లు రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్తదానం చేసిన యువకులను ఆస్పత్రి వైద్యులు, రోగి బంధువులు, సేవాదల్ అ ధ్యక్షులు అభినందించారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి



**ఓదెల, ప్రభాత వార్త:**
పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. మేడారం జాతర సమయం దగ్గర పడుతుండడంతో ఆదివారం జాతర కావడంతో భక్తులు శ్రీ మల్లికార్జున స్వామి మీ కోరుకోగానే కొంగు బంగారం చేసే ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు పట్నాలు, పుట్టు వెంట్రుకలు, బోనాలు తదితర మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య తగు ఏర్పాటు చేశారు.

## రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సతీష్

**మిర్యాలగూడ క్రైం, జనవరి 28 ప్రభాతవార్త**
మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా గోపతి సతీష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన నర్సింహులుగౌడ్ బదిలీపై నల్లగొండకు వెళ్లడంతో అయన స్థానంలో సతీష్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. 2020 బ్యాచ్‌కి చెందిన సతీష్ హైద్రాబాద్, సూర్యాపేట ఎస్పి కార్యాలయంలో ఐటిసెల్‌లో పనిచేస్తూ బదిలీపై మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో మిర్యాలగూడ మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**
అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో పర్యటించిన స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు పర్యటనలో భాగంగా ఆదివారం గ్రామంలో రూ. 5లక్షలతో వేసిన సిమెంటు రోడును, నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం జ్యోతి దావీద్, మండల పార్టీ అధ్యక్షులు పొలేబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు నిమ్మనగోటి జోజి, మందుల జాని, పూర్ణ నాగయ్య, చారి పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## ఎల్లమ్మ చెరువును పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో ఎల్లమ్మ చెరువును సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రైతులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వర్షకాలంలో చెరువు తూము కాలువ పైపులైన్ వరుదలకు కొట్టుకపోగా దీని సంబంధింత నీటిపారుదల శాఖ అధికారుల వ్యయఅంచనా అందజేసిన తక్షణమే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి దీని మరమ్మత్తుల కొరకై నిధులు మంజూరు చేయిస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నియోజవర్గ యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొంతం రాజం, గ్రామశాఖ అర్మూర్ గంగాధర్, మాజీ సర్పంచ్ బొల్లె నర్సయ్య, సందిరెడ్డి అనంతరెడ్డి, కోట్టాల లింగారెడ్డి, కోట్టాల రాజరెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్, ఎం.డి రహీం, గులాం, రాజేశ్వర్ రెడ్డి, శంకర్, లక్ష్మినారాయణ, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవోపా సంఘ అధ్యక్షునిగా మహేష్ విజయం



**కోరుట్ల, ప్రభాతవార్త**
కోరుట్ల ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ సంఘం ఎన్నికలు స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 141ఓట్లకు గాను 111ఓట్లు పోలయ్యాయి. ఈ పోటీల్లో మేడి కిషన్‌పై (32) సమీప ప్రత్యర్థిపై కోటగిరి మహేష్‌కు (79) ఓట్లు రాగా 41ఓట్లతో తేడాతో ఘన విజయం సాధించారు. విజయం సాధించిన మహేష్‌ను అవోపా సంఘ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు అభినందించారు.

## బీసీ కులగణనపై నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటన పట్ల హర్షం

**మోత్కూర్ ప్రభాతవార్త:**
బీసీ కులగణనపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ.. దశాబ్దాలుగా మారుతున్న బీసీ తలరాతలు మారటం లేదన్నారు. బీసీ కులగణన చేయడం ద్వారా రాష్ట్ర బీసీల జనాభా ఎంతో ఉందో తెలియడమే కాకుండా బీసీలు రానున్న ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల ద్వారా ప్రజాప్రతినిధులు ఎన్నికై రాజ్యాధికారం దిశగా సాధించుకోవడానికి మంచి అవకాశాలు ఉంటాయన్నారు. బీఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, ఇబ్రహీం పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు విశ్రాంతి ఉద్యోగులకు అండగా ఉంటుంది

## రేషన్‌కార్డుల జారీ చేసేలా సిఎం దృష్టికి తీసుకెళ్తా... పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో ఆర్టీసి బస్సులకు డిమాండ్ పెరిగిందని, ఇంకా ఆర్టీసిని బలోపేతం చేస్తామని మాజీమంత్రి,సీనియర్ కాంగ్రెస్‌నేత,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని ఆర్టీసి విశ్రాంత ఉద్యోగులకు వర్తింపజేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్బీగార్డెన్‌లో ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు కూడా రేషన్‌కార్డు పొందడానికి అర్హులేనని చెప్పారు.సిఎం దృష్టికి తీసుకెళ్లి బస్సులను పెంచేందుకు కృషి చేస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు.విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పొందేలా సిఎం దృష్టికి తీసుకెళ్తానని,అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజి మంజూరు చేయడం వల్ల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఏర్పాటు జరిగిందని అన్నారు.బీద మధ్య తరగతి ప్రజలకు,విశ్రాంత ఉద్యోగులకు మెడికల్ కాలేజి,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని అని అన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో పెర్క శ్యాంకు మద్దతుగా ఉంటాం

## తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాంను స్థానిక వైట్‌హౌస్‌లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా సమావేశం అయ్యారు. సుదీర్ఘ చర్చ అనంతరం రానున్న ఎంపీ ఎన్నికల్లో టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాంకు పూర్తి మద్ధతు ఉంటుందని తెలియజేశారు. విద్యావంతుడు, స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పెర్క శ్యాం ప్రజలకు సేవ చేసే అవకాశం పార్టీ కల్పించాలని, దానికి అవసరం అయిన ప్రతి సందర్భాలలో తమ మద్ధతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గర్రెపల్లి రాజేశం, కార్య నిర్వహణ అధ్యక్షులు ఎస్‌కె.ముస్తాఫా, జిల్లా కోశాధికారి మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి చిప్పకుర్తి శంకర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన వెంకన్న, మంథని డివిజన్ అధ్యక్షులు బొద్దుల జగన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జనగామ రవి, జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్, జనగామ రవి, కృష్ణమాచారి తదితరులున్నారు.



# 2ఎ గనిలో ప్రమాదానికి గురైన మైనింగ్ సర్దార్ మృతి

## 7 రోజులపాటు మృత్యువుతో పోరాడిన సమ్మిరెడ్డి

## యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటున్న కార్మిక సంఘాలు

## డిజిఎంఎస్ స్థాయి అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్

**పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త.**
ఈ నెల 22వ తేదీ సోమవారం ఉదయం షిఫ్ట్‌లో ఆర్జీ 1 డివిజన్‌లోని 2ఎ బొగ్గు గనిలో ప్రమాదానికి గురైన మందల సమ్మిరెడ్డి అనే మైనింగ్ సర్దార్ ఆదివారం సాయంత్రం యశోద ఆసుపత్రిలో మృతి చెందాడు. 22వ తేదీ సోమవారం నుంచి ఆదివారం సాయంత్రం వరకు తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడిన సమ్మిరెడ్డి మృతి చెందడంతో గోదావరిఖని సింగరేణి ఏరియాలో కలకలం రేపింది. సోమవారం ఉదయం షిఫ్ట్‌కు వెళ్లిన మైనింగ్ సర్దార్ విధుల్లో గనిలోపట తన విధులు నిర్వహిస్తుండగా, బొగ్గు నింపిన టబ్బు మీదకు రావడంతో అక్కడే పడిపోయిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి తీవ్ర గాయాలకు గురయ్యారు. ఒళ్లంతా గాయాలు అయ్యి... తలకు, ఛాతిపై బలమైన గాయాలు తగలడమే కాకుండా కాళ్లు చేతులు విరిగినట్లు తెలిసింది. వెంటనే సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ ఇక్కడి వైద్యులు ప్రాథమికి చికిత్స చేసి, మెరైగన వైద్యం కోసం వెంటనే హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని కామినేని, యశోధ లాంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్నత వైద్యులచే చికిత్స చేయించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆదివారం సాయంత్రం 7.30గంటల ప్రాంతంలో మృత్యువుతో పోరాడిన సమ్మిరెడ్డి తుది శ్వాస వదిలినట్లు వైద్యులు తెలిపారు. ఈ మృతి పట్ల కార్మికులు, కార్మిక నాయకులు, అధికారులు దిగ్భ్రాంతి చెందారు. ఈ ప్రాంతంలో ఇటీవలి కాలంలో ఇంత ఘోరమైన ప్రమాదం జరగడం కార్మిక వర్గం భయాందోళనకు గురవుతుంది. యాజమాన్యం అనుసరిస్తున్న నిర్లక్ష్యపు వ్యవహారాల వల్లనే ప్రమాదాలకు కార్మికులు గురవుతున్నారని సింగరేణి గుర్తింపు యూనియన్ ఎఐటియుసి నాయకులు మడ్డి ఎల్లయ్య, రంగు శ్రీనివాస్, ఆరెల్లి పోశం, ఐఎన్‌టియుసి నాయకులు బి.జనక్ ప్రసాద్, ఎస్.నర్సింహ రెడ్డి, హెచ్‌ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్, సిఐటియు నాయకులు తుమ్మల రాజిరెడ్డి, మెండే శ్రీనివాస్, బిఎంఎస్ నాయకుడు యాదగిరి సత్తయ్య, విప్లవ కార్మిక సంఘాల నాయకులు కట్ట విశ్వనాథం, ఇ.నరేష్, ఐ.కృష్ణ తీవ్రంగా ఆరోపించారు. యాజమాన్యం నిర్లక్ష్యంపై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. డిజిఎంఎస్ స్థాయి ఉన్నతాధికారులతో ప్రమాద ఘటనపై విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా, మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ ప్రమాద సంఘటనను తెలుసుకున్న సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం చికిత్స పొందుతున్న మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డిని గత రెండు రోజుల క్రితం పరామర్శించారు. అలాగే రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కూడా ఇటీవలనే పరామర్శించి, ధైర్యం చెప్పారు.






# అనారోగ్యంతో విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ మృతి

**చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త**
అనారోగ్యంతో విద్యుత్ లైన్‌స్పెక్టర్ మృతిచెందిన సంఘటన మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఆకుల రవీందర్ మండలంలోని విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాదపడుతు న్నారన్నారు. ఆరోగ్యం విషమించి మృతిచెందాడన్నారు. మృతిడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.



# జగిత్యాల వార్త



# ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో విద్యార్థులకు బంగారు పథకాలు




**కొడిమ్యాల,ప్రభాతవార్త :**
కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషల్ కరాటే చాంఫియన్ షిప్ 2024 ,కరాటే పోటీలు ఆదివారం బంగారు పతకాలు సాధించినట్లు కరాటే కోచ్ బరిగే లక్ష్మిరాజం తెలిపారు.ఈ సందర్భంగా 12 మంది విద్యార్థులనుగ్రామస్తులు కుటుంబ సభ్యులు హర్షం వెలిబుచ్చారు.

# జగిత్యాలలో క్యాత్ లాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆరోగ్య ఆసుపత్రి క్యాథ్ లాబ్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాలలో గుండె సంబంధించిన క్యాథ్ లాబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.గుండె వ్యాధులకు స్థానికంగా చికిత్స అందుబాటులోకి రావడంతో ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయన్నారు.

# పరిశోధన భవిష్యత్తు తరానికి దిక్సూచి

**డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఆదివారం రోజు అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సెంటర్ యందు రిసెర్చ్ స్కాలర్ డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డికి సెంటర్ ఫర్ అకాడెమిక్ రిసెర్చ్ డైరీని క్యాలెండర్‌ను సెంటర్ ఇంచార్జ్ ప్రొ.డాక్టర్ బికె. రజిని బహుకరించారు.ఈ కార్యక్రమంలో బాబా సేవకులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వం గంగపుత్రులు అర్థికంగా బలపడటానికి కృషి చేయాలి



**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**
నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గంగపుత్రులు అర్థికంగా బలపడటానికి కృషి చేయాలని గంగపుత్ర రాష్ట్ర ఐక్య అధ్యక్షుడు కావూరి వెంకటేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని నరేంద్ర గార్డెన్స్‌లో కోరుట్ల నియోజకవర్గ గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఇట్టి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా గంగపుత్ర రాష్ట్ర ఐక్య అధ్యక్షుడు కావూరి వెంకటేష్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులు, సీనియర్ నాయకులు కొమొరెడ్డి కరం, జిల్లా డిఎఫ్‌సిఎస్ చైర్మెన్ పల్లికొండ ప్రవీణ్‌లు ముఖ్య అతిథులుగా హాజరవ్వగా గంగపుత్ర రాష్ట్ర ఐక్య అధ్యక్షుడు కావూరి వెంకటేష్ మాట్లాడుతూ చెరువు ప్రమాదాలలో గంగపుత్రులు మృతి చెందితే వారికి ఇన్సూరెన్స్, 50సం.లు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. అలాగే డిఎఫ్‌సిఎస్ చైర్మెన్ ప్రవీణ్ మాట్లాడుతూ 06 రద్దు చేయాలని గంగపుత్రులకు నూతన వాహనాలు, చెరువుల అభివృద్ధి, చేపలకు బదులు నగదు అందజేయాలని, కోరుట్ల నియోజకవర్గంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని ప్రతి గ్రామ సంఘ భవనాలకు ప్రభుత్వం సాయం చేయాలని, గంగపుత్రులకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గంగపుత్రుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని గంగపుత్రుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యేకు ఇచ్చే 10కోట్ల రూ.ల నిధులు అభివృద్ధి పనులకు కేటాయించిన మరో 10కోట్లు నియోజకవర్గ ఇంచార్జిలకు కేటాయించిన సిఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గంగపు త్ర కమిటి హాల్‌కు సాయం చేస్తానని నియోజకవర్గ సమస్యలను జిల్లా ఇంచార్జి ఉత్తమ్‌కుమార్‌కు తెలిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పర్రె శంకర్‌రాజు, ఎల్లా శ్రీనివాస్, పల్లికొండ భూమేష్, సముద్రాల రూప, శ్రీనివాస్, లచ్చయ్య, రాజయ్య, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

## పిల్లల కోసం వాలంటీర్ల సేవలకు సమయం కొరత

**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**
ప్రాథమిక విద్యలో విద్యా ప్రమాణాలను పెంచడానికి తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమీషన్‌ఆదేశాల మేరకు పిల్లల కోసం పథకాన్ని అమలు పరచడానికి నియమించిన వాలంటీర్ల సేవలకు కేటాయించిన ఒక గంట సమయం సరిపోవటం లేదని దానిని కనీసం ఒక్క రోజుకు పెంచాలని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మెట్‌పల్లి పట్టణం లోని ఇందిరానగర్‌లోని ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం తొటిమెట్టు కార్యక్రమం అమలు తీరును పరిశీలించటానికి స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్ సూచనల మేరకు ఆకస్మికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం ప్రోగ్రాం అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కె.వెంకయ్య పరిశీలించారు. కాగా ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె తాహెర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పిల్లల కోసం వాలంటీర్లు చేస్తున్న సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.పాఠశాలలో ఉన్న ఐదు తరగతులలో మొత్తం సుమారు 150 మంది విద్యార్థులు ఉండగా



విద్యాబోధన ఇబ్బందిగా మారిందని ఎస్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కె.వెంకయ్య అసంతృప్తిని వ్యక్తం చేశ్వారు. అయితే మన ఊరు–మన బడి పథకంలో పాఠశాలకు నిధులు మంజూరు అయ్యాయని, కాని టెండర్ల ప్రక్రి య పూర్తి కాకపోవడంతో గదుల కొరత ఏర్పడిందని వెంటనే గదుల కొరతను తీర్చడానికి టెండర్ల ప్ర క్రియను పూర్తి చేసి తరగతి గదుల నిర్మాణం పనులను ప్రారంభించాలని ప్రోగ్రాం అధికారి వెంకయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**46సంవత్సరాల తర్వాత కలిసిన విధ్యార్థులు**
**ఇక్కడ చదివి ఉన్నత స్థానాలకు**
**గురువులను ఘనంగా సన్మానించిన విధ్యార్థులు**



**మంగపేట జనవరి28, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని మారుమూల గ్రామం తిమ్మంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గత 46సంవత్సరాల క్రితం ఆపాఠశాలలో 10తరగతి చదివిన ఉన్నత స్థానాల్లో ఉన్న వారు ఆదివారం మండలంలోని తిమ్మంపేట పాఠశాలలో అక్కడ చదివిన విధ్యార్థులు కుటుంబ సమేతంగా పూర్వ విధ్యార్థుల సమేళనానికి హాజరయ్యారు. చాలా సంవత్సరాల తర్వాత ఒకరి నొకరు కలుసుకుని ఆత్మీయ అలింగనం చేసుకున్నారు.



ముందుగా ఉపాధ్యాయులు ఎండీ.సర్వర్, హెడ్‌మాస్టర్ లింగయ్య, పి.రాజిరెడ్డి, గడల యాకయ్య, డి.కాశీనాథం వీరికి పూర్వ విధ్యార్థులు పూలు చల్లుకుంటూ స్వాగతం పలికారు. వారు చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తిమ్మంపేట పాఠశాలో చదివిన విద్యార్థులు ఎక్కడ ఉన్నారు, ఏమి చేస్తున్నారో స్టేజీ మీదకు వచ్చి పరిచయ కార్యక్రమాన్ని చేశారు. ఈపాఠశాలలో చదివిన విద్యార్థులు మన్నెం నాగేశ్వర్‌రావు సీబీఐ డైరెక్టర్‌గా, మరొకరు చార్టెడ్ అకౌంట్‌గా, ఇతర దేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని స్థానికంగా ఉన్న ఆక రాధాక్రిష్ణ, పూజారి సురేందర్‌బాబు వీరు కాంగ్రేస్ పార్టీలో రాజకీయంలో కీలక వ్యక్తులుగా ఉన్నారు. చిలకమర్రి పుల్లయ్య, ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలు అందిస్తున్న దాట్ల బాలగంగాధర్‌రాజు, పూజారి సమ్మయ్య, లోకు సత్యం, జై.సత్యం, ఎండీ.మఖ్బుల్ సుమారు 35కుటుంబాలు గెట్ టూ గెధర్ కార్యక్రమానికి హాజరయ్యారు. చాలా సంవత్సరాల తర్వాత పూర్వ విధ్యార్థులు అందరూ కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరి కోకరు బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు పాదాభివందనం చేశారు. వారికి ఘనంగా శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో సన్మానించారు. అనంతరం అందరికీ ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేశారు.

భోజనాల అనంతరం అక్కడే కొద్దిసేపు గడిపి అనంతరం సుదూర ప్రాంతాల నుండి రావడంతో ఎవరి కుటుంబ సభ్యులతో వారు తిరిగి వెళ్ళారు. ప్రస్తుతం హెడ్‌మాస్టర్ భాగ్యలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జ్ఞానోదయ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :**
పట్టణంలోని మనోహార్ గార్డెన్స్‌లో జ్ఞానోదయ డిగ్రీ కళాశాలకు చెందిన 2018-2021బ్యాచ్‌కు చెందిన బికాం డిగ్రీ పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు సాయి, నవీన్‌లు హాజరు కాగా వారిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముక్క నరేష్, అరుణ్, రవి, గోపి, రమేష్, శివ, అనిల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో పర్యటించిన టిపిసిసి ఎన్నారై

**మెట్‌పల్లి – ప్రభాతవార్త :**
గల్ఫ్ కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుబాయ్ పర్యటనలో ఉన్న బృందం రెండవ రోజు కూడా దుబాయ్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించి ప్రవాస భారతీయులను కలుసుకుని వారి సమస్యల్ని, వాటి పరిష్కారాం మార్గాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో బిఎం వినోద్ కుమార్ టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మెన్, వెల్లుల్ల గ్రామ వాసి, తెలంగాణ ఉద్యమ కర్త ప్రస్తుత యూఏఈ ప్రవాసి మిత్ర లేబర్, యూనియన్ అధ్యక్షుడు రాజగౌడ్‌ను కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు బిఎం వినోద్ మాట్లాడుతూ కళాకారుడు రాజగౌడ్ గ్రామ గ్రామాన పాటలు పాడి తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రజలను చైతన్యం చేశారాని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. గల్ఫ్ కార్మికుల కోసం పనిచేస్తున్న రాజుగౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పత్తిరెడ్డి రాజరెడ్డి జట్పిటిసి, సైదయ్య బాబు టిపిసిసి సెక్రటరి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఎన్నారై సెల్ కన్వీనర్, గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన గ్రామపంచాయతీ సిబ్బంది

**నాగారం ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఈనెలాఖరుతో సర్పంచ్ పదవి కాలం ముగుస్తుండటంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పసుపులేటి ప్రేమలత వెంకట్ రెడ్డిని, ఉపసర్పంచ్ వడ్డే మహేష్, వార్డు సభ్యులను గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాసేవ చేసిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంతోష, ఆశ కార్యకర్త జయమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ మణెమ్మ, మరియమ్మ, లక్ష్మి, చంద్రకళ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి శ్రీధర్‌బాబు చొరవతోనే రోడ్ల మరమ్మతులు

-బిఆర్ఎస్ హయంలో ఎన్నిమార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం

-ఎస్సీసెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాపు

**కాళేశ్వరం, జనవరి 28, ప్రభాతవార్త**

దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారి దర్శనం కొరకు రోజు వేయిల సంఖ్యలో వచ్చి వెళ్తుంటారు. మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రోడ్డు మొత్తం పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో దర్శనానికి వచ్చే భక్తులే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ వెళ్లే ప్రయాణికులు సైతం చాలా ఇబ్బందులు పడేవారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ఫలితం శూన్యంగానే మిగిలి పోయిందని, గత ప్రభుత్వ పాలకుల కారణంగా చిన్నచిన్న వాహనాలపైన ప్రయాణించాలంటే భయంగా ఉండేదని గతంలో ప్రమాదాలు జరిగిన



దాఖాలాలు కూడా చాలానే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ యాభై రోజులకే మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రోడ్డు మరమ్మత్తుల విషయంలో ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తీసుకున్న చొరవకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రకటనలో వెల్లడించారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**చింతపల్లి ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన యువకులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా పోలోజు రాఘవేంద్ర, దార్ల అరవింద్, వారి కుటుంబాలను పరామర్శించి ఈశ్వరి మాత విశ్వకర్మ హస్త కళా సంఘం మీర్పేట్(కుర్మపల్లి) ఆధ్వర్యంలో బాధిత ఇరు కుటుంబాలకు రూ.25వేల చొప్పున రూ.50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దార్ల రాజేష్ చారి, ఉపాధ్యక్షుడు దార్ల శ్రీనివాస్ చారి, జయ బ్రహ్మం చారి, పోలోజు శ్రీనివాసచారి, తోట రామాచారి, బాలబ్రహ్మం, గన్నోజు సంతోష్ చారి, పెరికేటి రాంప్రసాద్, ఎగిరిశెట్టి శ్రీశైలం, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఒకరి మృతి

**పలువురికి తీవ్రంగా గాయాలు-ఆసుపత్రికి తరలింపు**

**డిండి, జనవరి 28,ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెంది పలువురు గాయపడిన సంఘటన డిండి మండలంలోని టి.గౌరారం మూలమలుపు వద్ద జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించిన పోలీసులు,స్థానికులు అందించిన వివరాల ప్రకారం మండలంలోని జాల్‌తండాకు చెందిన కూలీలు మిరపతోటలో మిరపపంటను ఏరడానికి దాదాపు 15 మంది కూలీలు ఆటోలో వెళ్లారు. తిరిగి సాయంత్రం శాంతిగూడెం నుంచి ఇంటికి వెళ్తుండగా డిండి-దేవరకొండ రోడ్డులోని టిగౌరారం తంబల్లబండ వద్దకు చేరుకునేసరికి ప్రమాదవశాత్తు వారు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడింది. దీంతో అందులోవున్న రాత్లావత్ ముత్యాలి(48) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా, మిగతా వారు గాయపడగా వారిని దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మాజీ మంత్రి రాంరెడ్డిని కలిసిన రూరల్ ఎస్ఐ

**ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్.



## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన విలేకరి గూడెపు పరమేష్‌పై కేసు నమోదైనట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. మండల కేంద్రంలో గత ఏడాది డిసెంబర్ 1న బాల ఉగ్ర నరసింహస్వామి వైన్స్‌ను ప్రభుత్వ అనుమతితో ప్రారంభించారు. ఆ దుకాణంలో చిర్రగూడూరు గ్రామానికి చెందిన బండి సాయి క్యాషియర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఓ సంస్థలో పనిచేస్తున్న విలేఖరి గూడెపు పరమేష్ వైన్స్ వద్దకు వెళ్లి రూ.75వేలు ఇవ్వాలని బెదిరించాడు. ఇవ్వకపోతే మీ షాప్‌ని ఏలా నడిపిస్తారో చూస్తానని డిమాండ్ చేశారని ఎస్ఐ పేర్కొన్నారు. దీంతో భయపడిన క్యాషియర్ ఆన్‌లైన్‌లో రెండు దఫాలుగా రూ.75వేలు పంపాడు. ఈనెల 27వ తేదీన బాధితుడు సాయి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి ఆదివారం పరమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## నాగారం ఎస్ఐ బదిలీ

**నాగారం ప్రభాతవార్త:**

నాగారం మండల ఎస్ఐగా పనిచేస్తున్న ఎర్ర సైదులు గౌడ్ ఆదివారం బదిలీ అయ్యారు. ఈయన ఆత్మకూర్(ఎస్) మండల ఎస్ఐగా బదిలీపై వెళ్లనున్నారు. కాగా నాగారం మండల నూతన ఎస్ఐగా ఇంకా ఎవరిని నియమించలేదు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ ఎర్రవెల్లి మల్లమ్మ యాదయ్య కుమారుడు ఎర్రవెల్లి పరుశరాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరమర్శించి, ఆయన పిల్లలపై చదువుల్లోకై హామీ ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, కొండగడప గ్రామ శాఖ నాయకులు మోహనాచారి, కస్తూరి వీరస్వామి, ˉ వింగ్ శ్రీకాంత్ గౌడ్, అడ్వకేట్ యుగంధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు వెంకట్ కారుపోతుల, మందుల సురేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు చెడే అంబేత్కర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## అధిక లోడుతో వెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..

**-టిఎస్ఎండిసి పిఓ తారక్‌నాథ్ రెడ్డి**



**కాళేశ్వరం, జనవరి 28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం పరిధిలో పలు క్వారీల నుండి అధిక లోడ్‌తో వెలుతున్న ఇసుక లారీలను తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ తారక్‌నాథ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం పూస్కుపల్లి నుండి కాళేశ్వరం వరకు రోడ్డుపై నిలిపి ఉన్న లారీలను తనిఖీ చేశారు. అనంతరం లారీ డ్రైవర్‌లతో మాట్లాడారు. డ్రైవర్లు ప్రతి ఒక్కరూ బాధ్యతతో నడపాలని, నిబంధనలకు మించి అధిక లోడ్‌తో వెళ్తే చట్టపరమైన చర్యలతో పాటు భారీ జరిమాణ విధిస్తామని హెచ్చరించారు. వారివెంట టిఎస్ఎండిసీ సిబ్బంది ఉన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

**గణపురం, జనవరి 28, ప్రభాతవార్త**



మండలకేంద్రానికి చెందిన కొండపాక చంద్రమౌళి తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల వివరాల ప్రాకరం..చంద్రమౌళి గీత కార్మిక వృత్తిలో భాగంగా ఆదివారం ఉదయం తాటిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ఒక్కసారిగా కాలు జారడంతో తాటిచెట్టు పైనుండి కింద పడిపోవడంతో ఎడమ కాలుకు, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. గాయాలైన టువంటి చంద్రమౌళి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఏపూరి పేద బిడ్డకు పలువురి అభినందనలు

**ఆత్మకూర్,28 జనవరి,ప్రభాతవార్త:**



సూర్యాపేట జిల్లా ఏపూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రేసు యాక స్వామి కష్టపడి ఉన్నత ఉద్యోగం సంపాదించాడు. ముంబైలో కేంద్రప్రభుత్వ సంస్థలో ప్రతిష్టాత్మక ఉద్యోగం సంపాదించిన స్వామిని ఆదివారం హైద్రాబాద్‌లో ఆర్టీఐ మాజి ఉమ్మడి రాష్ట్ర కమీషనర్ డాక్టర్ వారే వెంకటేశ్వర్లు యాదవ్ , ప్రజాసంఘాల జెఏసి ప్రెసిడెంట్ జైబోరన్న , నేతాజి సుభాష్ చంద్రబోస్ , అరోరా గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అరోరా, ప్రజా ఉధ్యమకారులు నావిలే వెంకటేశ్వర్లు ,రైతు సంఘం అధ్యక్షులు ఏర్పుల అంజన్న యాదవ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని స్వామి నిరూపించాడన్నారు.

# మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటాం
- గోవిందరావుపేట తండాలో నూతన పంచాయతీ భవనం ప్రారంభం
- మామిడిపల్లి సీతారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం కోనరావుపేట మండలం మామిడిపల్లిలో కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని వేములవాడ అనుబంధ దేవాలయమైనా శ్రీ సీతారామస్వామి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గోవిందరావుపేట తండా గ్రామంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.అలాగే మహిళ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకంను వంద రోజుల్లో అమలు చేసి, అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కరెంట్ విషయంలో బీఆర్ఎస్ దుష్ప్రచారాలను నమ్మొద్దన్నారు. అనాడు వైఎస్ఆర్ హాయంలో రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చామని, నేడు ఇళ్లకు కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండి, అభివృద్ధి చేసుకుందామన్నారు. మండలంలో సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తామన్నారు. మూలవాగు వంతెనల నిర్మాణ పనులు చేపట్టి, రైతులకు రవాణా కష్టాలు లేకుండా చూస్తామన్నారు. తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంలో పని చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. తండాల్లో ప్రజలు స్వయం పాలన చేసుకోవాలని తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన తర్వాత తండాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుగులోతు రజిత, కొక్కుల భారతి, ఎంపీటీసీ యాస్మిన్ పాషా, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు గోపు పరశురాములు,ఉపసర్పంచ్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నాగండ్ల భూమేష్, సాగర్,జగన్‌నాయక్,రవి, కార్తీక్,మల్లారెడ్డి, గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ బస్ సక్సెస్‌తో కేటీఆర్ ఒంట్లో వణుకు పుట్టింది

ప్రభుత్వంకు వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేకనే విమర్శలు

భేషరతుగా కెటిఆర్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా ప్రారంభించిన ఫ్రీబస్ పథకంపై మహిళల్లో వస్తున్నా ఆదరణ చూసి ఓర్వలేక మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఒంట్లో వణుకు పుట్టిందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం విజయలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఓ సమావేశంలో మాజీ మంత్రి కెటిఆర్ ఫ్రీబస్ పథకం ఓ దిక్కుమాలిన పథకం అంటూ మాట్లాడడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు.దిక్కుమాలిన ఫ్రీబస్ అన్నకెటిఆర్ అందులో ప్రయాణించే మహిళా ప్రయాణికులు కూడా అదే పరిస్థితిలోఉన్నారా అని ప్రశ్నించారు.పథకాన్ని విమర్శిస్తే దానిలో ఉన్న లబ్దిదారులకు కూడా వర్తిస్తుందని అంటే కెటిఆర్ మహిళా లోకాన్ని అవమాణించినట్లేనని భావిస్తున్నామన్నారు.బంగారు తెలంగాణ అంటూ భ్రమలో ఉంచారని,కేవలం మీ కుటుంబం బంగారుమయం అయితే సరిపోతుందా అని విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారం పోయిన కెటిఆర్‌కు అహంకారం మాత్రం పోవడం లేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వంకు వచ్చిన ఆదరణ చూసి అసహనంతో తన అక్కసును వెళ్లగక్కడం ఆయనకు పరిపాటిగా మారిందన్నారు.పథకం ప్రారంభిస్తే ఆలోచన చెయ్యాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందని,గత ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు తొలి విడత తర్వాత మళ్లీ కంటికి కనిపించకుండా పోయాయని,గ్రామాల అభివృద్ధికోసం తెచ్చిన గ్రామజ్యోతి పథకాన్ని వెలగకుండానే ఆర్పీ వేసిన ఘనత మీ ప్రభుత్వందేనని గుర్తుకు తెచ్చుకోవాలని విజయలక్ష్మి ఘాటుగా వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు ఆత్మ విమర్శ చేసుకొని మాట్లాడాలని విజయలక్ష్మి హితవు పలికారు.ఫ్రీబస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కెటిఆర్ భేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సేవయే లక్ష్యంగా పనిచేస్తా .. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**గంగాధర,ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గంలో ప్రజా సేవయే ఎజండా పని చేస్తానని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధర మండలంలో మండల పరిషత్ కార్యాయంలో 12 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు.ప్రజలు సౌకర్యార్థం గంగాధర మండల కేంద్రంలో కామన్‌సర్విస్ సెంటర్ ప్రారంభించారు..ప్రజలకు అన్ని విధాల సేవలందించడానికి ఈ కేంద్రం ఉపయోగపడితుందని అన్నారు. గ్రామాలలో పలు అభివృద్ది పనులకు శంకుస్థాపనలు చేశారు.నారాయణపూర్ గ్రామంలో యాదవ సంఘ: 9.2లక్షలు,,గౌడ,మహిళా సంఘం 13.5 లక్షల తో నిర్మించిన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు.రంగారావుపల్లిలోని 4.6లక్షలతో రెడ్డి సంఘం భవనంకు భూమిపూజ చేశారు. 12.6 లక్షలతో నిర్మించిన వైకుంఠదామన్ని ప్రారంభించారు.మల్లాపూర్‌లో హైమాక్స్ లైట్లు ప్రారంభించారు.ప్రతి గ్రామం అభివృద్ధి చెందుందుకు కృషజ చేస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పుల్కం అనురాధ



నర్సయ్య,ఎండి నజీర్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బుచ్చన్న మండల కాంగ్రేస్‌పార్టి అధ్యక్షులు పురుమల్ల మనోహర్,కాంగ్రేస్ పార్టి అధికార ప్రతినిధి రామిడి రాజిరెడ్డి,యువజన సంఘం ఉపాధ్యక్షులు వోడ్నాల యగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీపై అవగాహన



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు సేఫ్టీపై ప్రజలకు, వాహనదారులకు ఆదివారం అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్‌చట్టరిత్యా నేరమని, వాహనాలు డ్రైవింగ్ చేసే సమయంలో ముబైల్‌లో మాట్లాడటం చేయరాదని, ట్రిబుల్ రైడింగ్ చేయడం నేరమని, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపవద్దని పలు సూచనలు చేవారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

- విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతోనే సమాజం బాగుపడుతుంది
- ప్రతి కుటుంబం విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**వేములవాడ, ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి రాష్ట్రం ప్రభుత్వ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ అన్నారు. విద్యకు ప్రాధాన్యతనిస్తేనే సమాజం బాగుపడుతుందని, ప్రతి కుటుంబం విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆదివారం బోయినిపల్లి మండలం కోరేంల్లో చెన్నాడి మార్తండరావు జ్ఞాపకార్థం అతని సోదరుడు, మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు తన సొంత ఖర్చులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయంతోపాటు విండో నిధులతో నిర్మించిన సింగల్ విండో సొసైటీ నూతన భవనం, నాబార్డ్ నిధులతో నిర్మించిన 3వందల మెట్రిక్ టన్నుల గోదాంను చొప ్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, చెన్నాడి సుధాకర్ రావు, సర్పంచ్ రాజ్యలక్ష్మితోపాటు కలిసి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం కూడా ఎంత కష్టమైన కూడా విద్యార్థులకు మంచి విద్య అందించాలన్న ఆలోచన వచ్చిందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌళిక సదుపాయాల పెంపుదల చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని భవనాలు, గురుకులాలకు కొత్త బిల్లింగ్‌లను నిర్మిస్తామని చెప్పారు. విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచుతామని అన్నారు. రాష్ట్రంలో మార్పు వచి ్చందని, అన్ని రంగాలక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమవంతు సహాయం చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని చాలా మంది అధికారులు, ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారని అన్నారు. పుట్టిన ఊరుకు సేవ చేయడం చాలా గొప్ప విషయమని మంత్రి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెలే ్య మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో బోయినపల్లి మండలం, చొప్పదండి నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. చొప్పదండి నియోజక వర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ తమవంతు సహకారం అందించాలని కోరారు.



# ఎమ్మెల్సీ కోదండరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారులు

**ఓదెల, ప్రభాత వార్త:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన టిజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ ను హుజురాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు కోట సత్యనారాయణ రెడ్డి, సతీష్ యాదవ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రేకుర్తి కంటి ఆసుపత్రికి అరుదైన అవార్డు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాదేఖర్ ఉదార నేత్ర వైద్యశాలకు ఆదివారం ఉదయం ముంబైలో జరుగుతున్న గివ్ కానక్లేవ్ భారత దేశంలోని 1000కి పైగా ఉదార సంస్థల సమావేశంలో గత 25 సంవత్సరాల నుండి నేత్ర విభాగంలో సేవ చేస్తున్నందుకు గాను ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. అంతర్జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ పాట్టి హిల్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బ్రియన్ షేహాన్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బాబురావు, జితేంద్ర చావున్, మదన్ గోపాల్, ఆర్.సునీల్‌కుమార్‌లు అవార్డు ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతదేశంలో నిర్వహిస్తున్న పెర్మనెంట్ ప్రాజెక్ట్ యొక్క ఎక్సిబిషన్ నిర్వహిస్తున్నారు. అట్టి ఎక్సిబిషన్‌లో సుమారుగా 200 స్టాల్స్ పాల్గొన్నారు. అందులో రేకుర్తి కంటి ఆసుపత్రి కూడా పాల్గొన్నది. రేకుర్తి కంటి ఆసుపత్రి నుండి చైర్మన్ కొండ వేణు మూర్తి, సెక్రటరీ ప్రకాష్ హోల్ల, కోశాధికారి బొమ్మ పవన్ కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రాజన్న సేవలో హైకోర్టు జడ్జి సుధ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం రాష్ట్ర హైకోర్టు జడ్జి సుధ దర్శించుకున్నారు. ఆలయ అతిథి గృహం వద్దకు చేరుకున్న జడ్జికి వేములవాడ జడ్జి సిరిసిల్ల జడ్జి పూల మొక్క అందించి, స్వాగతం పలికారు. దర్శనం కోసం ఆలయంలోకి చేరుకోగానే ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఎఈఓ శ్రీనివాస్ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్, ఆలయ అధికారులున్నారు.

## పోరటాల ద్వారానే.. పివిజిల్లా సాధించాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వ ఏడోవ గ్యారెంటీ ప్రజాస్వామిక పరిపాలన.. ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కొదండరాం**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చరిత్రలో ప్రజలు తమ న్యాయమైన హక్కులను, కోర్కెలను ప్రజాపోరాటాల ద్వారానే సాధించుకున్నారని, తెలంగాణ రాష్ట్రం సమిష్టిగా పోరాడితేనే ఆవిర్భావించిందని, ఇప్పుడు పివి హుజురాబాద్ జిల్లా సాధన కమిటీ సారధ్యంలో పోరాటం ద్వారానే పివి జిల్లా సిద్ధిస్తుందని, దీనికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కొదండరాం అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో ఆదివారం సిటీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన పివి హుజురాబాద్ జిల్లా సాధన కమిటీ సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక పాలన.. ఉద్యమకారుల పాత్ర అన్న అంశంపై అన్ని వర్గాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ సమావేశం జరిగింది. తొలిసారి హుజురాబాద్‌కు వచ్చిన ఎమ్మెల్సీ కొదండరాం పివి హుజురాబాద్ జిల్లా జెఎసి కన్వీనర్ బిమోజు సదానందం, ఆవునూరి సమ్మయ్య, పల్లాల ఈశ్వర్‌రెడ్డి, న్యాయవాది ముక్కెర రాజుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కన్వెన్షన్ హాల్‌కు చేరుకున్న నేతలు అమరవీరుల చిత్రపటాలకు పుష్పాలు చల్లి నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి పివి హుజురాబాద్ జిల్లా సాధన కమిటి జెఏసి కన్వీనర్ బిమోజు సదానందం అధ్యక్షత వహించారు. ఈ సభలో ఆశేశంగా తరలివచ్చిన హుజురాబాద్ ప్రాంత ఉద్యమకారులను ఉద్దేశించి ఎమ్మెల్సీ కొదండరాం మాట్లాడుతూ పివి జిల్లా సాధన కోసం చేస్తున్న పోరాటం ఈనాటిది కాదని, గత 8సంవత్సరాల కాలంగా సుదీర్ఘంగా నడుస్తున్న ప్రజాపోరాటం అన్నారు. ఆనాడు రాష్ట్రంలో జిల్లాల ఏర్పాటు సమయంలో అప్పటి ప్రభుత్వం శాస్త్రీయకోణంలో సమాలోచనలు చేయకుండా అస్తవ్యస్తమైన ఆలోచన విధానాలతో జిల్లాల ఏర్పాటు జరిగిందని, దానితో అనేక సమస్యలు నేడు గుదిబండగా మారాయని కొదండరాం అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జిల్లాల ఏర్పాటులో జిల్లా కలెక్టర్, ప్రజల అభిప్రాయాలు తీసుకోలేదన్నారు. 317 జీవోను తీసుకువచ్చి ఉద్యోగులను ప్రజలను ఇబ్బందిపెట్టారని, ఇప్పటికి దాని పరివ్యసనాలు ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. హుజురాబాద్ ప్రాంతం ఒక చారిత్రక ప్రాంతమని, ఉద్యమాలకు పురిటిగడ్డఅని, రాజకీయంలో చైతన్యవంతమైన ఈ ప్రాంతం దివంగత ప్రధాని పివి నర్సింహారావు పేరున జిల్లా ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రొఫెసర్ కొదండరాం అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు విషయంలో పాత జిల్లాల పునఃసమిక్ష చేసి, కొత్త కమిషన్ వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని కొదండరాం అన్నారు. భారతదేశానికి దివంగత ప్రధాని పివి నర్సింహారావు చేసిన ఆర్థిక సంస్కరణలే కాకుండా, భూ సంస్కరణలు తెచ్చిన మహనీయుడని కొదండరాం కొనియాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మరో రెండు అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలే కాకుండా కనిపించని మూడో సింహంలా కాంగ్రెస్ ప్రభుత్వం 7వ గ్యారెంటీగా ప్రజాస్వామిక పాలన కొనసాగిస్తదని కొదండరాం తెల్చిచెప్పారు. ప్రతిపక్ష పార్టీలు పైసలతో రాజకీయం చేస్తానంటే సహించేదిలేదన్నారు. వేలాది మంది తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల ఫలితమే.. తెలంగాణ ఆవిర్భావమని ప్రొఫెసర్ కొదండరాం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాధన కోసం తనవంతుగా శక్తివంచన లేకుండా హుజురాబాద్ ప్రజల పక్షంగా ప్రభుత్వంతో పోరాడుతానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఒడితల ప్రణవ్‌బాబు అన్నారు. ఈ సమావేశంలో జెఏసి కన్వీనర్ సదానందం, సీనియర్ నాయకులు ఆవునూరి సమ్మయ్య, న్యాయవాది ముక్కెర రాజు, పల్లాల ఈశ్వర్‌రెడ్డి, పొడిశెట్టి వెంకట్రాజం, లింగారెడ్డి, వెల్పుల రత్నం, వెల్పుల ప్రభాకర్‌లు పివి జిల్లా ఏర్పాటు కోసం ఈ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, రవీందర్, విష్ణుదాస్ గోపాల్‌రావు, శేఖర్, జగన్నాదం, జనార్దన్‌రెడ్డి, గంజి జనార్ధన్, శివరతన్‌సింగ్, గొవగాని అయిలయ్య, అచ్యుత్, కొమురయ్యలతో పాటు వందలాది పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

**- ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**పాలకుర్తి, ప్రభాతవార్త** మాంచెస్టర్ ఆఫ్ ఇండియా పిలువబడుతున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలను తీసుకు వచ్చి ఉన్న పరిశ్రమలను విస్తరించి, ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రిగా ఆయన మొదటిసారి గోదావరిఖని ప్రాంతానికి వచ్చిన నేపథ్యంలో బసంతనగర్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు గౌరవార్థం భారీ స్వాగతంపలికారు. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అన్ని విధాలుగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నప్పటికీ నిరుద్యోగులను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా ఎల్లంపల్లి ద్వారా సాగునీరు అందించేందుకు కూడా అధికారులతో మాట్లాడటం జరిగిందని, సాధ్యాసాధ్యాలను అధికారులు అధికారులు అంచనా వేయనున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎల్లంపల్లి ద్వారా ఈ ప్రాంత రైతులకు నీరు అందించే విషయంలో చర్చించి, సాగునీరు అందే విధంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. అంతేగాకుండా రామగుండం జెన్‌కోను కూడా విస్తరించి, మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఈ ప్రాంత అభివృద్ధి కోసం అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. మక్కాన్‌సింగ్‌ను శాసన సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం అందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు శ్రీధర్‌బాబును జిడి నగర్ సర్పంచ్ సూర సమ్మయ్య, కోరాం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. నాగలిని బహుకరించారు. కార్యక్రమంలో బసంతనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాత రవీందర్, పర్శవేని శ్రీనివాస్, దేవనందుల రాజమౌళి, గద్దల మహేందర్, కన్నం సంపత్, ఆయకాల సతీష్, తువ్వ సతీష్, పొన్నం సత్తయ్య, గాదె సుధాకర్ తదితరులున్నారు.

# పంచాయతీ కార్యాలయం ప్రారంభం

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదివారం నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. గతంలో ఉన్న కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన కార్యాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న మౌళిక సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలకు పక్కా భవనాలు ఉండాలని పేర్కొన్నారు. త్వరలోనే ఎల్లంపల్లి ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తామని, ఈ విషయంలో అధికారులతో ఇటీవల సమీక్షించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర రాజకుమారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఉప సర్పంచ్ శివయ్య, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, పాలవర్గం సభ్యులు, ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కులగణన నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ రాష్ట్రంలో కూడా కులగణన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంఘాల నాయకులు సోమిడి అంజన్‌రావు, డాక్టర్ శేషు తెలియజేశారు. హరిత కాకతీయ హోటల్‌లో డాక్టర్ తిరునహరి శేషు అధ్యక్షతన జరిగిన బీసీ సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిఘా పాల్గొన్న బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి నా వివిధ కులాల లెక్కలను మాత్రం బయటపెట్టలేదు. కానీ కొత్తగా ఏర్పాటు అయినా కాంగ్రెస్ ప్రభుత్వము మాత్రం రాష్ట్రంలో కుల గణన చేయాలని నిర్ణయించటాన్ని బీసీ సంఘాలుగా ఆహ్వానిస్తున్నామని అభిప్రాయపడినారు. బీసీలు దశాబ్దాలుగా కుల గణన చేయాలని డిమాండ్ చేసినప్పటికి కూడా ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేయాలని నిర్ణయించటాన్ని స్వాగతిస్తున్నాయి. రిజర్వేషన్లను హేతుబద్ధంగా అమలు చేయడానికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో వివక్షత లేకుండా అమలు చేయటానికి ప్రభుత్వ విధాన నిర్ణయాల రూపకల్పనకి కులగణన సహాయపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలియజేశారు. డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ కులగణన విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కూడా కుల గణన పట్ల తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.



రాష్ట్రాలు కులగణన చేస్తున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వానికి కులగణన చేయటంలో ఉన్న అభ్యంతరాలు ఏమిటో ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా కుల గణన చేయడం ద్వారా వెనుకబడిన తరగతులను న్యాయం చేయగలుగుతుందని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిరాజుయాదవ్, జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక విధానాలకు వ్యతిరేకంగా 16న బంద్‌జయప్రదం చేయాలి



**పర్వతగిరి, జనవరి 28, ప్రభాతవార్త**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక, వ్యవ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న గ్రామీణ బందును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రం రైతు వేదికలో జరిగిన కార్మిక కర్షక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాలా తీసిందన్నారు. ప్రజల సంపద అంబానీ, ఆధాని వంటి కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెట్టిందన్నారు. దేశానికి తిండిపెట్టే రైతాంగం పట్ల అనేక భారాలు మోపిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను బలవంతంగా భూముల నుండి వెళ్లగొట్టే ప్రయత్నం చేసిందని రైతాంగం ఉద్యమాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్లచట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. వామపక్షాల పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామి చట్టాలన్ని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఉపాధి కూలీల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రానురాను బడ్జెట్‌ను తగ్గిస్తూ ఉపాధి హామి పథకానికి తూట్లు పొడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసియాకుబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ రావుల రాజు, ఎండి. రహెమాన్, తుంగ మహేష్, జంగా రమేష్, చిన్నపెల్లి కుమార్, రైతు సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జున్ పాల్గొన్నారు.

## లక్ష్మిగణపతి టైర్స్, ఫోమ్‌కార్ వాష్‌షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రభాతవార్త- బాలసముద్రం:**
హన్మకొండ 100 ఫీట్ రోడ్, తులసి బార్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మిగణపతి టైర్స్ అండ్ ఫోమ్‌కార్ వాష్ షాప్‌ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో షాప్ ఏర్పాటు చేసుకొని తమ కాళ్లపై తాము నిలబడటం చాలా సంతోషదయాకమని అన్నారు.

## దౌలత్‌నగర్ ఇన్విటేషన్ బాల్ బ్యాటెనంటన్ టోర్నమెంట్‌లో ప్రథమస్థానంలో నిలిచిన యంగ్ స్టార్ జట్టు

**ప్రభాతవార్త- సుబేదారి:**
ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దౌలత్‌నగర్ అసోసియేషన్ నిర్వహించిన టోర్నమెంట్‌లో అన్యుత్తమ ప్రతిభ కనబరిచిన యంగ్‌స్టార్ జట్టు ప్రథమ స్థానంలో వరంగల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ జట్టకు దౌలత్‌నగర్ అసోసియేషన్ బహుమతి ప్రధానోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాద్యులు వీరన్న ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, అయోద్య, గ్రామ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిండికుమారస్వామి, మల్లన్న,



# హుజూరాబాద్ వార్త

## ఖోఖో పోటీల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీబీ మాజీ చైర్మన్



**ప్రభాతవార్త-బాలసముద్రం:**
హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో మహిళలు మరియు పురుషుల ఎంపిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఒడిశా రాష్ట్రం కటక్‌లో జరిగిన అల్టిమేట్ ఖోఖోలో రిఫరీగా వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకైక వ్యక్తిగా బాధ్యతలు నిర్వహించిన రాజారపు రమేష్ అదేవిధంగా తెలుగు యోదాస్ టీం వైస్ కెప్టెన్‌గా క్రీడాకారుడిగా ప్రాతినిధ్యం వహించిన బొజ్జం రంజిత్‌కు వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, గుజ్జుపు కోటేశ్వర్, బోయినీ కుమార్ యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కైలాష్ యాదవ్, అదేవిధంగా అథ్లెటిక్స్ సంఘం, బ్యాడ్మింటన్ సంఘం, కబడ్డీ సంఘం, నెట్‌బాల్ సంఘం ప్రతినిధులు, పరకాల పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొడిపాక గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై భాస్కర్, సందుపట్ల ధనరాజ్, బన్నీ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ప్రభాతవార్త-సుబేదారి:**
హన్మకొండ కిషన్‌పుర వాగ్దేవి కాలేజీలో ఆదివారం తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రైవేట్ సంఘ నేతలు ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, డాక్టర్ పులి అనిల్ కుమార్, కూర వెంకట్, తి.శేష, చిందం ప్రకాష్, మల్లమారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సింగల్ విండో చైర్మన్ అవిశ్వాసంపై బలపరీక్ష



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై సంఘ డైరెక్టర్లు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మాణంపై సోమవారం బలపరీక్ష జరుగనుంది. జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడుకు డిసెంబర్ 23వ తేదీన సంఘం డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని అందజేశారు. ఈ నెల 17వ తేదీన అవిశ్వాసంపై బల పరీక్ష జరగాల్సి ఉండగా, సహకార చట్టానికి లోబడి అవిశ్వాస తీర్మాణాన్ని రాష్ట్ర సహకార సంఘ కమిషనర్‌కు అందజేయాల్సి ఉండగా, జిల్లా సహకార అధికారికి అందజేయడంతో అవిశ్వాసాన్ని రద్దు చేశారు. దీంతో డైరెక్టర్లు తిరిగి మళ్లీ అవిశ్వాస తీర్మాణాన్ని రాష్ట్ర సహకార కమిషనర్‌కు అందజేయడంతో ఈ నెల 29వ తేదీన అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టేందుకు అనుమతి ఇచ్చారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఇందులో ఎన్గల్ డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రస్తుతం చందుర్తి సింగల్ విండో చైర్మన్‌గా తిప్పని శ్రీనివాస్ కొనసాగుతున్నారు. సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఏడుగురు సభ్యుల మద్ధతుతో చైర్మన్ పగ్గాలు చేపట్టారు. ఇందులో నుంచి సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరో డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ప్రస్తుత చైర్మన్‌కు డైరెక్టర్ల మద్ధతు తగ్గింది. అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం ఏడుగురు సభ్యుల మద్ధతు ఉంది. దీంతో చైర్మన్ శ్రీనివాస్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టారు. అధికార పార్టీకి చెందిన ఏడుగురు డైరెక్టర్లతోపాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు గుడిసె రమేష్, నగరం శోభ కూడా చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్నారు. మొత్తం 12 మంది డైరెక్టర్లకు గాను 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా, చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్న రామన్నపేట డైరెక్టర్ రమేష్‌ను అధికార పార్టీకి చెందిన నాయకులు నేడు జరిగే అవిశ్వాసంలో పాల్గొనకుండా రహస్య ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం రమేష్ ఫోన్ స్విచ్ ఆఫ్‌గా ఉండటంతో ఉత్కంఠ నెలకొంది. అధికార పార్టీకి చెందిన డైరెక్టర్ చైర్మన్‌గా నెగ్గాలంటే 9 మంది డైరెక్టర్ల మద్ధతు అవసరం ఉంటుంది. ప్రస్తుతం అధికార పార్టీకి 8 మంది డైరెక్టర్ల మద్ధతు ఉంది. రామన్నపేట డైరెక్టర్ ఇరు వర్గాల నుచి డబ్బులు తీసుకొని అజ్ఞాతంలోకి వెళ్లడంతో అధికార పార్టీకి తలనొప్పిగా మారింది. ఏది ఏమైనా సోమవారం జరుగనున్న అవిశ్వాస తీర్మాణం ప్రస్తుత చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌కు లాభం చేకూరనుందా... లేక అధికార పార్టీకి లాభం చేకూరనుందా అనే ఉత్కంఠ నెలకొంది. గుడిసె రమేష్ అనే డైరెక్టర్ ఇరు వర్గాల నుంచి డబ్బులు తీసుకొని అజ్ఞాతంలోకి వెళ్లినట్టు ప్రచారం జరుగుతుంది.

# పెద్దపల్లి వార్త



## నియోజక వర్గ వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఇసాక్



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన పల్లపు ఇసాక్ వేములవాడ నియోజక వర్గ వడ్డెర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ఇసాక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇసాక్ మాట్లాడుతూ తనను వేములవాడ నియోజక వర్గ వడ్డెర సంఘం అధ్యక్షునిగా నియమించిన వడ్డెర కులానికి, అలాగే రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి మల్లుకు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోధస్ నర్సయ్యకు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పల్లపు లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర కుల సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఇసాక్‌ను కుల సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు.

# సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో అధికారుల సంఘం ఎన్నికలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి సంస్థలో కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో కోల్ మైనర్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధికారుల సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆర్జీ 1 ఏరియాలోని ఎన్నికలను స్థానిక ఎన్‌సిఓఎ క్లబ్‌లో నిర్వహించారు. ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ నేతృత్వంలో ఆర్జీ 2 ఏరియాలో ఉన్న 163 మంది అధికారులకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బ్యాలెట్ పాత్రలు, పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్స్‌లను బూత్ ఏజంట్ల ముందు సీలు వేసి, ఉదయం 9గంటల నుంచి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. ఈ ఎన్నికలలో ఏరియా లెవల్, కంపెనీ స్థాయి రెండు విభాగాలు ఒక్కొక్క పదవీకి ఓటర్లు రెండు ఓట్లు వేయాల్సి ఉంటుంది. ఆర్జీ 2 ఏరియాలో ఉన్న 163 మంది అధికారులకు గాను 149 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగరేణిలో జరుగుతున్న ఎన్నికలను కోల్ ఇండియా నుంచి వచ్చిన సిఎంఓఎఐ ప్రతినిధులు శరత్ కుమార్ తివారీ, అజిత్ కుమార్ మిశ్రా ఎన్నికల సరళిని పరిశీలించారు. అలాగే ఎన్నికల ముఖ్య అధికారి, జిఎం రక్షణ కార్పొరేట్ గురవయ్య ఎన్నికలు జరుగుతున్న విధానం, బూత్ ఏజంట్లతో మాట్లాడి అన్ని విషయాలను పరిశీలించి, ఎన్నికలు ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మెనేజర్ ఎంవిటిసి శ్రీరంగారెడ్డి, పర్యావరణ అధికారి సురేష్ బాబు, పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్‌కుమార్, ఇఇ సివిల్ వినయ్ సాగర్, డివైపిఎంలు వేణుగోపాల్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, అకౌంట్స్ అధికారి ప్రశాంత్ తదితరులు వ్యవహరించారు.



## వలస కార్మికుల మరణాలపై సిబిఐ విచారణ జరపాలి

### భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వాలి

### తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి జిల్లాలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని, వివిధ పరిశ్రమల్లో పని చేసే వలస కార్మికుల మరణాలపై సిబిఐ విచారణ జరపాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ లేబర్ యూనియన్ పెద్దపల్లి జిల్లా కార్మిక సదస్సును ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న శివరాజ్ మాట్లాటడుతూ జిల్లాలో వలస కార్మికుల హత్యలు, ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయని, వలస కార్మికులు పని చేసే చోట నిఘా పెట్టాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అతి తక్కువ కూలీ రేట్లకు వలస కార్మికులను ఇక్కడికి తీసుకొని రాత్రి, పగలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇటుక బట్టీలు, రైస్ మిల్లుల్లో వలస కార్మికులతో బలవంతంగా పని చేయిస్తే పనులకు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కౌన్సెల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ జంగ అపర్ణ, ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్, తెలంగాణ లేబర్ యూనియన్ ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్, కారుకూరి శ్రీనివాస్, మాల పరిరక్షణ వేదిక ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షులు జంగ సాగర్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మహిళా విభాగం అధ్యక్షురాలు జగజంపుల లలిత, మొగురం మీరియా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మత్స్యకారులకు మరణ శాసనం

### తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని జలశయాలన్నింటిలో సౌర శక్తి ఆధారంగా నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త ఆలోచన రాష్ట్రంలోని మత్స్య కార కుటుంబాల భవిష్యత్‌పై మరణ శాసనం అవుతుందని, ఈ ప్రతిపాదనలను బేషరతుగా విరిమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రతిపాదనల వల్ల రాష్ట్రంలో లక్షలాది మంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు దెబ్బ తింటాయని తెలంగాణ ఫిషరీష్ సొసైటీ వ్యవస్థాఫక అధ్యక్షులు, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (రెడ్‌కో) కార్యకలాపాలపై హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడాన్ని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ తీవ్రంగా వ్యతి రేకిస్తుందని అన్నారు. తెలంగాణలోని వివిధ జలాశయాలకు చెందిన మత్స్య కార ప్రతినిధులు, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ నాయకులతో కూడిన ప్రతినిధుల బృందం ఆదివారం ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ గతంలో కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఎంపిక చేసిన జలశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని ప్రతిపాదించిందని, అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే సామాజిక, పర్యావరణ సంబంధమైన సమస్యలపై తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యక్తం చేసిన అభిప్రాయాలను మన్నించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సదరు ప్రతిపాదనలను పక్కకు పెట్టిందని గుర్తు చేశారు. ప్రకృతిలో అందుబాటులో ఉన్న పునరుత్పాదక ఇంధన వనరులను మానవ సంక్షేమానికి వినియోగించుకొనే విషయంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీకి ఎలాంటి అభ్యంతరాలు లేనప్పటికీ రిజర్వాయర్లలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలనను ఏర్పాటు చేయడం వల్ల మత్స్య కారుల జీవనోపాధికి తీవ్రమైన ఆటంకాలు తలెత్తే ప్రమాదాన్ని నిలువరించడం కోసం మాత్రమే తాము ఈ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రిజర్వాయర్లలో చేపల పెంపకం మీద ఆధార పడిన లక్షలాది మంది మత్స్య కారుల జీవనోపాధికి విఘాతం కలిగించే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాల కనకయ్య ముదిరాజ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్ ముదిరాజ్, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ వేల్పుల సరోజన, మల్లన్న సాగర్ రిజర్వాయర్ ప్రతినిధులు దుద్దెడ గణేష్ ముదిరాజ్, మేడమైన కనకయ్య ముదిరాజ్, లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ ప్రతినిధి అట్ల అనిల్ ముదిరాజ్, ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రతినిధి తోకల రాజేందర్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్‌కు బాల్యమిత్రుల సన్మానం

**నూతనకల్, 28జనవరి, ప్రభాతవార్త:**

మండల పిఏసిఎస్ చైర్మన్ జయసుధ సుధాకర్‌రెడ్డి చిన్ననాటి బాల్యమిత్రులు 1993-94 పదవ తరగతి బ్యాచ్‌వారు ఆదివారం చైర్మన్ దంపతులను వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడు ఇలా ఉన్నతమైన పదవులను చేపట్టడం తమకు ఎంతో గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్య క్రమంలో బాల్య మి త్రులు బొడ్డుపల్లి అం జయ్య, మాతంగి వెంకన్న, వెంకటరెడ్డి, నోముల వెంకటరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేద్దాం



**మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర,ప్రభాతవార్త.

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టి గెలుపే లక్ష్యంగా నాయకులందరం కలిసి కట్టుగా పనిచేద్దాం అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గతంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా ఉన్న రోజుల్లో వినోద్‌కుమార్ నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్లుతీసుకువచ్చారని గుర్తు చేశారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటి తీసుకువచ్చి అన్ని విధాల అభివృద్ధి చేశారని అన్నారు. బిజేపి ఎంపి బండి సంజయ్ ఎంపిగా ఉండి గత ఐదు సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఫిబ్రవరి 3న బిఆర్ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ నియోజకవర్గంలో పర్యటిస్తారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎడ్ల శ్రీధర్

మానకొండూర్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ మండల ఉపాధ్యక్షుడిగా లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల శ్రీధర్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేసిన సేవలను పార్టీ గుర్తించి ఎడ్ల శ్రీధర్‌కు నూతన బాధ్యతలు అప్పగించినట్లు రవీంద్రచారి తెలిపారు. నా నియమాకానికి సహకరించిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రామిడి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి వరహాల చారి, డీసీసీ కార్యదర్శులు గసిగంటి సంపత్, ఎండి ఇర్ఫాన్, మీస సత్యనారాయణ, సాయి దేవయ్య, కొత్తకొండ శంకర్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి జడల రమేష్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు రామిడి తిరుమల్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్‌లకు ఎడ్ల శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పధ్రాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి



**మాజీ ఎంపి డా.బూర నర్సయ్యగౌడ్**

**చిట్యాల రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ఆదివారం జరిగిన ఆపార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ఆ పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. పార్టీలకు అతీతంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్రమోడీని ప్రధానమంత్రిగా ప్రజలందరూ గెలిపించాలని కోరారు. పార్టీ గెలుపుకు పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు పార్టీతో తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వికసిత్ భారత్ క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డితో కలిసి ఆయన విడుదల చేశారు. ఆ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు పొట్టపల్లి నర్సింహ్మాగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల్ల నరసింహ, కో కన్వీనర్ మాదురి ప్రభాకర్‌రావు, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవ్, నాయకులు గంజి గోవర్ధన్, వరికుప్పలనర్సింహ్మా, పొట్ట బత్తిని గోపాలకృష్ణ, పొట్టబత్తిని శ్రీను, మిర్యాల మోహన్‌కృష్ణ, కూరెళ్ళ శ్రీను, గుండాల నరేష్‌గౌడ్, అంశల అనిల్‌కుమార్, కన్నెబోయిన మహా లింగం, మాస శ్రీను, పోషబోయిన గిరి, మిర్యాల వెంకన్న, కమ్మంపాటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌పీ పట్నాయక్ చేతులమీదుగా సేవరత్న పురస్కారం అందుకున్న నవీన్

మోత్కూర్ ప్రభాతవార్త:

జనయేత్రి ఫౌండేషన్ మిర్యాలగూడ వారిచే తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కురిమేటి నవీన్ సేవలను గుర్తించి వారికి ప్రశంసా పత్రం ఆదివారం తెలుగు చిత్ర పరిశ్రమ మ్యూజిక్ డైరెక్టర్ ఆర్‌పీ పట్నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సంస్థ కొన్ని వందల మందికి సహాయం చేయడం జరుగుతుందని, దీనికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ అవార్డు అంకితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ సంపత్ కుమార్ వరల్డ్ రికార్డ్ దాత 294, సమాజ సేవకురాలు కర్నే శిరీష, కుమారి దుర్గా లావణ్య పారాషూట్ ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్ 2020, డాక్టర్ సకీజ ఖాన్, జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మున్నీ షరపీఫ్ తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



## ప్రశాంతంగా ముగిసిన అధికారుల సంఘం ఎన్నికలు

రామగిరి-ప్రభాతవార్త



రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా అధికారుల సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. స్థానిక సిఎస్‌సిఓఏ క్లబ్ లోని పోలింగ్ కేంద్రం నందు సింగరేణి బ్రాంచ్ కమిటికి మరియు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల కమిటీలకు నిర్వహించిన ఎన్నికలలో ఏరియాలో పనిచేస్తున్న అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సంధర్బంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియాలో మొత్తం 221 మంది అధికారులు ఉండగా 198 మంది అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. బ్రాంచ్ కమిటీలో మొత్తం 8 పదవులు ఉండగా 39 మంది, అదేవిదంగా ఏరియా కమిటీలో 8 పదవులు ఉండగా 17 మంది పోటి పడ్డారని అన్నారు. దీనిలో ఏరియా కమిటీలోని కోశాదికారి పదవికి ఎన్నిక ఏకగ్రీవం అయ్యిందని, కౌంటింగ్ నిర్వహించిన తర్వాత ముఖ్య ఎన్నికల అధికారి ఫలితాలు వెల్లడిస్తారని తెలియజేశారు.

## జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:



ఈనెల 15 నుండి 17 వరకు ఆదిలాబాద్‌లో జరిగిన జూనియర్స్ హ్యాండ్‌బాల్ స్టేట్ లెవల్ చాంపియన్‌షిప్ లో కరీంనగర్ జట్టు తరుఫున బెజ్జంకికి చెందిన జె. స్నేహ అత్యంత ప్రతిభ కనబర్చి తెలంగాణ జట్టు తరుఫున ఈనెల 21 నుండి ఏప్రిల్ 31 వరకు బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యామల పవన్‌కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అద్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు బసరవేణి లక్ష్మన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డివైఎస్‌ఒ రాజవీరు ఒలంపిక్ అసోసియేషన్ అద్యక్షకార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్ధన్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్‌కుమార్, రమణరావు, ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ బాద్యులు పెద్దపల్లి కన్వీనర్ సురేందర్, సిరిసిల్ల జె. కృష్ణహరి, జగిత్యాల కన్వీనర్ పెద్దబోయిన శ్రీనివాస్, ప్రేమ్, విద్యాసాగర్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## అన్నారం హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావళి దర్గా సందళ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రభాతవార్త-బాలసముద్రం:

హన్మకొండ 50వ డివిజన్ పోస్టల్ కాలనీలో మహమ్మద్ రఫీ, అన్వర్ షా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నారం హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావళి దర్గా సందళ్ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన యువకులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా పోలోజు రాఘవేంద్ర, దార్ల అరవింద్, వారి కుటుంబాలను పరామర్శించి ఈశ్వరి మాత విశ్వకర్మ హస్త కళా సంఘం మీర్పేట్(కుర్మపల్లి) ఆధ్వర్యంలో బాధిత ఇరు కుటుంబాలకు రూ.25వేల చొప్పున రూ.50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దార్ల రాజేష్ చారి, ఉపాధ్యక్షుడు దార్ల శ్రీనివాస్ చారి, జయ బ్రహ్మం చారి, పోలోజు శ్రీనివాసచారి, తోట రామాచారి, బాలబ్రహ్మం, గన్నోజు సంతోష్ చారి, పెరికేటి రాంప్రసాద్, ఎగిరిశెట్టి శ్రీశైలం, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఒకరి మృతి

పలువురికి తీవ్రంగా గాయాలు-ఆసుపత్రికి తరలింపు

డిండి, జనవరి 28,ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెంది పలువురు గాయపడిన సంఘటన డిండి మండలంలోని టి.గౌరారం మూలమలుపు వద్ద జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించిన పోలీసులు,స్థానికులు అందించిన వివరాల ప్రకారం మండలంలోని జాల్తండాకు చెందిన కూలీలు మిరపతోటలో మిరపపంటను ఏరడానికి దాదాపు 15 మంది కూలీలు ఆటోలో వెళ్లారు. తిరిగి సాయంత్రం శాంతిగూడెం నుంచి ఇంటికి వెళ్తుండగా డిండి-దేవరకొండ రోడ్డులోని టిగౌరారం తంబల్లబండ వద్దకు చేరుకునేసరికి ప్రమాదవశాత్తు వారు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడింది. దీంతో అందులోవున్న రాత్లావత్ ముత్యాలి(48) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా, మిగతా వారు గాయపడగా వారిని దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మాజీ మంత్రి రాంరెడ్డిని కలిసిన రూరల్ ఎస్ఐ

ప్రభాతవార్త ప్రతినిధి
సూర్యాపేట



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఏపూరి పేద బిడ్డకు పలువురి అభినందనలు

ఆత్మకూర్,28జనవరి,ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా ఏపూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రేసు యాక స్వామి కష్టపడి ఉన్నత ఉద్యోగం సంపాదించాడు. ముంబైలో కేంద్రప్రభుత్వ సంస్థలో ప్రతిష్టాత్మక ఉద్యోగం సంపాదించిన స్వామిని ఆదివారం హైద్రాబాద్‌లో ఆర్టీఐ మాజి ఉమ్మడి రాష్ట్ర కమీషనర్ డాక్టర్ వారే వెంకటేశ్వర్లు యాదవ్ , ప్రజాసంఘాల జెఏసి ప్రెసిడెంట్ జైబోరన్న , నేతాజి సుభాష్ చంద్రబోస్ , అరోరా గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అరోరా, ప్రజా ఉధ్యమకారులు నావిలే వెంకటేశ్వర్లు ,రైతు సంఘం అధ్యక్షులు ఏర్పుల అంజన్న యాదవ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని స్వామి నిరూపించాడన్నారు. పేదలు పేదరికం జయించాలంటే విద్య ఒక్కటే పరిష్కారంఅని చెప్పారు.

# యథేచ్ఛగా వ్యర్థ రసాయన జలాలు పారబోత

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్

చిట్యాల రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:



పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ రసాయన జలాలను రాత్రి వేళ ట్యాంకర్లలో నింపి గుట్టు చప్పుడు కాకుండా జాతీయ రహదారి పక్కన ఎక్కడ పడితే అక్కడ వదులుతూ పరిసరాలను కలుషితం చేస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు బొడిగె సైదులు, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో పరిశ్రమల ద్వారా వెలువడే వ్యర్థ రసాయన జలాలను పారబోసిన స్థలాన్ని వారు ఆపార్టీ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమల్లో వివిధ ఉత్పత్తుల కోసం వినియోగించే రసాయన వ్యర్థాలను దూరపు ప్రాంతాలకు తరలించకుండా పరిశ్రమల యాజ మాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ట్యాంకర్ల ద్వారా వ్యర్థ రసాయన జలాలను తీసుకొచ్చి విచ్చలవిడిగా జాతీయ రహదారి పక్కన, అలాగే చెరువుల్లో అర్థరాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా వ్యర్థాలను పారబోస్తున్నారు. ఫలితంగా ఆప్రాంతంలో ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన కొన్ని చెట్లు ఎండిపోతున్నాయని, దుర్వాసన వెదలజల్లడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం నియంత్రణం మండలి అధికారుల కనుసైగలతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆరోపించారు. వ్యర్థ రసాయన జలాలను రోడ్ల వెంట, చెరువుల్లో పారపోయకుండా సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య, నాయకులు సీమ అంజయ్య, జిల్లా యాదయ్య, సర్గాల అశోక్, బొడిగె లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ ఆధ్వర్యంలో థీమ్ పార్కుల అభివృద్ధి

నాగార్జునసాగర్, జనవరి 28, ప్రభాతవార్త:

అకాశాన్ని కారు మబ్బులు కమ్మేస్తుంటూ అ అందం వర్ణించరానిది. అటవీ ప్రాంతం, పచ్చని వృక్షాలు, పక్షుల కిలకిలరాగాలు, జంతువుల అరుపులు, నెమళ్ల కురువిప్పిన నాట్యంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు పర్యాటకులను ఆకట్టుకున్నాయి. ఉల్లాసంగా గడిపేందుకు సరికొత్త థీమ్‌లతో అర్బన్ పార్క్ అధికారులు అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. కృష్ణమ్మ అందాలను వీక్షించేందుకు అటవీశాఖ వ్యూపాయింట్‌ను ఏర్పాటు చేస్తోంది. నాగార్జునసాగర్ డివిజన్ నుంచి దిగువున వున్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు చర్యలు తీసుకుంటుంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నెల్లికల్ బీట్‌లో 250 ఏకరాల్లో రూ. 1.5కోట్లతో అర్బన్ పార్కును ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి.

### ట్రిప్పుకు రూ. వెయ్యి నుంచి రూ. 1500

అడవిలో సఫారీ చేసేందుకు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 6.30 ని.ల వరకు గంట చొప్పున సమయం కేటాయించారు. పర్యాటకులు అటవీ అందాలను వీక్షించేందుకు సఫారీ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఒక ట్రిప్పులో 8 నుంచి 10 మంది వెళ్లనున్నారు. ఇందుకు 10 కి.మీ పరిధికి రూ. వెయ్యి చార్జీ అవుతుండగా 24 కి.మీ పరిధిలో పర్యటించేందుకు రూ. 1500 చార్జీలుగా ఉంది. అడవిలో వివిధ రకాల జంతువులు కనిపిస్తున్నాయని పర్యాటకులు పేర్కొన్నారు.




# రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి



మాజీ ఎంపి డా.బూర నర్సయ్యగౌడ్

**చిట్యాల రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ఆదివారం జరిగిన ఆపార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ఆ పార్టీ అద్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీలకు అతీతంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్రమోడీని ప్రధానమంత్రిగా ప్రజలందరూ గెలిపించాలని కోరారు. పార్టీ గెలుపుకు పనిచేసే ప్రతి నాయకుడికి,కార్యకర్తకు పార్టీతో తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం వికసిత్ భారత్ క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డితో కలిసి ఆయన విడుదల చేశారు. ఆ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు పొట్టపల్లి నర్సింహ్మాగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల్ల నరసింహా, కో కన్వీనర్ మాదురి ప్రభాకర్‌రావు, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవ్, నాయకులు గంజి గోవర్ధన్, వరికుప్పలనర్సింహ్మా, పొట్ట బత్తిని గోపాలకృష్ణ, పొట్టబత్తిని శ్రీను, మిర్యాల మోహన్‌కృష్ణ, కూరెళ్ళ శ్రీను, గుండాల నరేష్‌గౌడ్, అంశల అనిల్‌కుమార్, కన్నెబోయిన మహా లింగం, మాస శ్రీను, పోషబోయిన గిరి, మిర్యాల వెంకన్న, కమ్మంపాటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## లచ్చయ్యలేని లోటు కుటుంబానికి తీరని లోటు

....మాజి మార్కెట్ చైర్మన్ భుజంగరావు

పెన్‌పహాడ్,28జనవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన వగ్గు లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా , ఆయన పార్థీవదేహానికి మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.సంతాపం తెలిపినవారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, మాజి ఉప సర్పంచ్ వగ్గు సైదులు, శివ నాయక్, క్రాంతి, తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 16వ దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

*జూలపల్లి,ప్రభాతవార్త :*

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ప్రభుత్వ స్కూలు ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె,గ్రామీణ బంధు నిర్వహించాలని దేశంలోని కార్మిక,రై ు,వ్యవసాయ కూలీ సంఘాలు నిర్ణయించాయని అన్నారు. కనీస వేతనం నెలకు 26000/- రూపాయలు చెల్లించాలని,కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయకూడదని,రైతులు పండించిన గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పే తప్పుడు విధానాలను మానుకోవాలని,వ్యవసాయ కూలీలకు వందరోజుల పనిని 200 రోజులకు పెంచాలని,రోజు కూలీ 600/- రూపాయలుగా నిర్ణయించాలని,పెరుగుతున్న గ్యాస్,పెట్రోల్,నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని,కేంద్ర ప్రభుత్వశాఖల పరిధిలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని,తదితర 23 డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహించడం జరుగుతుందని,ఈ దేశభక్తి యుతమైన సమ్మెలో జిల్లాలోని



కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు,ప్రజానీకం అందరు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు రెండు,మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని,గత సంవత్సరంలో జరిగిన సమ్మెకాల వేతనం కూడా ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. పెండింగ్ వేతనాలు,సమ్మెకాల వేతనం కార్మికులకు చెల్లించేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు బి.సంపత్,ఆసంపల్లి బానయ్య, ఆర్.నాగేష్,కే.సురేందర్,ఎం.రాజయ్య,సంధి స్వా మి,లచ్చయ య్య,వెంకటేష్,సూర్య నందన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

## ఆదర్శవంతమైన గ్రామం సుల్తాన్‌పూర్ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి - జీపి భవనం నుంచి నుంచి శివపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి

ఎలిగేడు,ప్రభాతవార్త : సుల్తాన్‌పూర్ గ్రామం మంచి అభివృద్ధి సాధించి మిగిలిన గ్రామాలకు ఆదర్శవంతంగా నిలిచిందని,పట్టుదలతో వివిధ రంగాలలో మంచి పురోగతి సాధించడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో పర్యటించి 36 లక్షల రూపాయలతో నిర్మించి గ్రామపంచాయతీ భవనాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరవ ణారావు,ఎమ్మెల్సే టి.భానుప్రస ాద్‌రావులతో కలిసి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ,ప రిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అనేక అవార్డులు సాధించి ఆదర్శవంతంగా నిలిచిన సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ పాలక మంలికి,గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వ్యవసాయ రంగంలో మంచి అభివృద్ధి సాధించారని,ఎ ాఠశాలల్లో సైతం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నాం ని,రీడింగ్ రూమ్ ఏర్పాటు చేసి అందరూ చదివేలా చర్యలు తీసుకోవడం వంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తూ సుల్తాన్‌పూర్ ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే పట్టుదల ఉన్న వ్యక్తి అని,పెద్దపల్లి అభివృద్ధి కోసం ఎంత రాత్రి వరకైనా వేచి ఉండి అధికారులతో మాట్లాడి పనులు సాధించ గలుగుతారని పేర్కొన్నారు. గ్రామప ంచాయతీ భవనం నుంచి శివపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు ంపచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడి మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని తరువాత ప్రజా సంక్షేమ ం,అభివృద్ధిపై దృష్టి సారించి పాలన అందిస్తున్నామని,గత ప్రభుత్వం రూపొందించిన మంచి పాలసీలను తప్పనిసరిగా కొనసాగిస్తామని మంత్రి పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని,మహాలక్ష్మి పథకం కింద ఉచిత బసుక్స ప్రయాణం ద్వారా ఇప్పటివరకు మహిళలకు 10 కోట్ల జీరో టికెట్స్ జారీ చేశామని,ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని,మిగిలిన గ్యారెంటీ పథకాలను సైతం తప్పనిసరిగా అమలు చేస్తావ ని,పథ కాల అమలు విషయ ంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు ఉండాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. పాలనలో భాగంగా ప్రజల మేలు కొరకు ఇతరులు చేసే సూచనలు తప్పనిసరిగా పాట ిస్తావ ని,ఇటీవల నిర్వహించిన విదేశీ పర ్యటనలో సైతం పారిశ్రామికవేత్తలు గత ప్రభుత్వం పాటించిన పాలసీలు కొనసాగిస్తారా లేదా అని అనుమానం తెలి యజేసి నప ్పుడు,తప్పనిసరిగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మంచి పాలసీలను కొనసాగిస్తామని స్పష్టం చేశామని మంత్రి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి మాత్రమే ముఖ్యమని,ఎలాంటి బేషజాలు లేకుండా ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. జిల్లాలో రైతులు లాభదాయక పంటల సాగు దిశగా దృష్టి సారించాలని,ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని మంత్రి వ్యవసాయ శాఖ అధికారి సూచించారు. ఐటీ పరిశ్రమలను ఆహ్వానించి,వాటి ఏర్పాటు జరిగే దిశగా అవసరమైన కృషి చేస్తామని,పరిశ్రమలు ఏర్పాటు దిశగా సైతం ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని మంత్రి తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయధారిత పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామని,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీలను వినియోగించుకుని రైతులు సైతం చిన్న,చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే పరిశ్రమలలో మన యువకులకు ఉపాధి అవకాశాలు లభించేందుకు వారికి అవసరమైన నైపుణ్యాలను దిశగా,జిల్లా కేంద్రాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.జనవరి నెలలో సర్పంచుల పదవికాలం ముగుస్తుందని,కరోనా కారణంగా అనేక సవాలు ఎదురవుతూ నిధుల సమస్య వచ్చినప్పటికీ సర్పంచులు పంచాయతీ పాలనలో గత 5 సంవత్సరాల పాటు మంచి కృషి చేశారని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరవ ణారావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సైతం ఐటీ పరిశ్రమల అభివృద్ధి జరిగే విధంగా మంత్రి చొరవ తీసుకుని,స్థానిక యువతకు ఉపాధి లభించేలా పెద్దపల్లికి పరిశ్రమలు తీసుకుని రావాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో త్రాగునీరు విద్యుత్ సమస్యలు లేవని ఇక్కడి ప్రజలు సైతం విద్యావంతులని,పరిశ్రమల ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అందుతుందని అన్నారు. గతంలో ప్రారంభించిన మంచి పాలసీలను ముందుకు తీసుకొని వెళ్లాలని గ్రామ అభివృద్ధికి మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఆదిరెడ్డి,ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక నరసయ్య, ఉపసర్పంచ్ పల్లె హరీష్‌గౌడ్,వివిధ శాఖల అధికారుల ు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## వైభవంగా మండలారధన పూజ మహోత్సవం

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*

కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాణ ప్రతిష్టాపన జరిగి ఈరోజు వరకు 41 రోజులు గడిచి (మండలం) పూర్తి చేసుకొని ఈరోజున మూల విరాట్‌కు,ఉత్స వ మూ ర్తులకు ,పంచామృత అభిషే కం,ఫ ంనంగా సుదర్శన హోమం తదుపరి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి పూజ కార్యక్రమాలు ఉవేజగన్నాథం విష్ణు వర్ధనాచార్యులు,వారి శిష్య బృం దం, ఆలయ అర్చకులు నాగం ాజు,రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు,దాతలు,నిర్మాణ కమిటీ సభ్యు లు,భక ్తులు,గ్రా మస్తులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో భారీ చేరికలు..

*వీణవంక, ప్రభాత వార్త:*



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో వీణవంక మండలం మల్లారెడ్డి బిజెపి పార్టీ సర్పంచ్ ఎం. ఎల్లారెడ్డి, ఎం. బిక్షపతి ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ ముద్దసాని సమ్మయ్య,లక్ష్మక్కపల్లి గ్రామ సర్పంచ్ దాసరపు సుజాత లక్ష్మణ్, మేకల కోమల్ రెడ్డి, గుమ్మ రవి, కర్రి రాజయ్యతో పాటు 300 మంది బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పూర్వ ఉపాధ్యాయునికి అండగా ఆర్థిక సహాయం..

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండల కేంద్రానికి చెందిన పత్తి కొండల్ రెడ్డి వీణవంకలోని శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు, పత్రిక పాత్రికేయునిగా పనిచేస్తూ ఉన్నత పాఠశాల పూర్వ ఉపాధ్యాయుడు ప్రస్తుతం జర్నలిస్ట్‌గా కొనసాగుతున్న తరుణంలో పక్షవాతంతో అనారోగ్యానికి గురైన సమాచారం అందుకున్న ఆ పాఠశాల 2006 - 2007 వ బ్యాచ్ కి చెందిన విద్యార్థులు 30వేలు జమచేసి కొండాల్ రెడ్డికి ఆ బ్యాచ్ తరపున పూర్వ విద్యార్థులు నీల శ్రీనివాస్, పోతరవేణ రాజ్ కుమార్, కూన శ్రీనివాస్, మ్యాకల అశోక్, పంజాల శ్రీనివాస్ లు చికిత్స నిమిత్తం అందజేసి అండగా నిలిచారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకని భాను అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఆదివారం బిఎస్పి పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు వాసాల రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాబోవు పార్లమెంట్ ఎలక్షన్స్ లో అనుసరించాల్సిన విధానం గురించి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకని భాను, పార్లమెంట్ ఇంచార్జీ దాసరి ఉష, రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, మహిళా రాష్ట్ర కన్వీనర్ శిరీష, జోనల్ కన్వీనర్ జన్ను స్వరూప, జిల్లా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎస్పి పార్టీ అభ్యర్థిని గెలిపించి కరీంనగర్ నుండి పార్లమెంట్ కు పంపాలని అన్నారు. ఎన్నికల యుద్ధంలో ముందుంటామని, బహుజన సమాజ్ పార్టీని పార్లమెంట్‌కు పంపే విధంగా శక్తి వంచన లేకుండా ఆర్ఎస్పి నాయకత్వంలో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మంద బాలన్న, జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్, జిల్లా కార్యదర్శులు మారపల్లి మొగిలయ్య, ఇంచార్జీ శ్రీనివాస్, అసెంబ్లీ కమిటి నాయకులు, 5 మండలాల నాయకులు, సెక్టర్ బూత్ గ్రామ నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 1998 - 99 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను, గురువులు నేర్పిన క్రమశిక్షణను గుర్తు చేసుకుని స్నేహితులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు రాజిరెడ్డి, సుధాకర్, సత్తయ్య, విద్యాసాగర్, సాంబయ్య, శ్యామ్ రావు, నాగభూషణం, కేదారేశ్వర, వెంకట రాజంతో పాటు విద్యార్థులు ప్రవీణ్, సునీల్, కుమార్ తో పాటు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# టిఆర్‌నగర్‌లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తా

## టిఆర్‌నగర్ మినీ భారతదేశంఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఇంటింటికి త్రాగునీరు,ప్రతి వీధిలో మురికి కాలువ సిసిరోడ్డు వేసి,అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.కొంతమంది కాంగ్రెస్ ఫ్రభుత్వం కూల్చుతామని అంటున్నారు.ప్రజలు ఐదేళ్ల కోసం ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు వారెవరనీ నిలదీసిన ఎమ్మెల్సీ.బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ కొండా శ్రీనివాస్,కొండా శారద కుల సంఘాల నాయకులు యువకులు,మహిళలు.కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ఏ సమస్య ఉన్న నేరుగా నా ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ.జగిత్యాల మున్సిపల్ పట్టణంలోని టిఆర్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ కొండా శ్రీనివాస్,కొండా శారద,కుల సంఘాల నాయకులు,మహిళలు,యువకులు,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్‌పార్టీ జెండా ఆవిష్కరించారు.టిఆర్‌నగర్ అంగన్వాడీ స్కూల్,ప్రభుత్వ పాఠశాల,రోడ్లు,సబ్ స్టేషన్,తాగునీటి పైపు ఏర్పాటు చేసి ,తాగునీటి సమస్య పరిష్కరించారు.టిఆర్‌నగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని ప్రజలు గుర్తు చేసుకున్నారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ఇళ్లులేని నిరుపేదలకు నర్సింగ్‌పూర్ గ్రామ శివారులోని భూమి సేకరించి,టిఆర్‌నగర్ ఏర్పాటు చేసినం.ఐక్యతను నిదర్శనం మినీ భారతదేశం టిఆర్ నగర్.టిఆర్‌నగర్ అబివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుచేస్తాం.తాగునీటి సమస్య పరిష్కారం కోసం బావులు తవ్వించి ఓవర్‌హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేసినం.అన్నివర్గాల విద్యార్థుల కోసం తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ మీడియం పాఠశాలలు ఏర్పాటు చేసినం.అర్బన్ కాలనీ సందర్శించి,సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తాం.మురికి కాలువలు నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు.ఆరు నెలల్లో టిఆర్‌నగర్‌లో ప్రతి సమస్య పరిష్కరిస్తామని అన్నారు.బిడిలు చేసే కార్మికులకు అందరికీ 4000 పెన్షన్ ఇప్పిస్తాం.వివాహం అయిన ప్రతి మహిళలకు రూ.2500 పెన్షన్ అందిస్తామన్నారు.విద్యుత్ 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లు మాఫీ అమలు చేస్తామని,ప్రతి ఇంటికి రూ.500 లకే సిలిండర్ అందిస్తామని,ఉగాది పండుగ నాటికి రేషన్‌కార్డులు అందిస్తామని అన్నారు.కాంగ్రెస్ ఫ్రభుత్వంను జనం ఓటేసి ఎన్నుకున్నారు.కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చుతామని అంటున్నారు.ప్రజలు ఐదేళ్ల కోసం ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు వారెవరనీ నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధిగా టిఆర్‌నగర్ అభివృద్ధికి బాధ్యత తీసుకుంటాను.ఏ సమస్య ఉన్న నేరుగా నాకు ఫోన్ చేయండి మే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జున్నా రాజేంధర్,సిరాజ్,రాజిరెడ్డి,రవి,శ్రీనివాస్,తిరుపతి,నరేష్,సురేంధర్,పాల్గొన్నారు.



# 2003 - 2006 ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**




జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం 2003 - 2006 వ సంవత్సర డిగ్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సాంబశివ రావు, శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట డిగ్రీ కళాశాల ఆ రోజుల్లోనే విద్యార్థులందరికి మేదో కేంద్రంగా నిలిచిందని వారు కొనియాడారు. ఈ కళాశాల నుండి అనేక మంది విద్యావంతులు, మేధావులు తయారు చేసిన ఘనత ఈ కళాశాలదని వారు గుర్తు చేశారు. ఆనాటి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఘనత ఈ కళాశాలకు చెందిన విద్యార్థులు అని వారు గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని, కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని వారు సూచించారు. ఎంత ఎత్తు ఎదిగినప్పటికి కూడా ఆనాటి మిత్రులను మర్చిపోవద్దని వారు సూచించారు. సమాజం మంచి చెడులు నిర్ణయించేది తరగతి గది అని వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కళాశాల చరిత్ర గొప్పదని వారు కొనియాడారు. విద్యార్థి దశ అనేది జీవితంలో చాలా గొప్ప సందర్భమని, ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడ్డారని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, సంతోష్, తాజుద్దీన్, శివకృష్ణ, రమేష్, ప్రభాకర్, శ్రీనివాస్, లక్ష్మణ్, నాగరాజ్, రజిత, సంపూర్ణ, సునీత, విజయ, గీతారెడ్డి, ఇతర అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచిన వేములవాడ జట్టు

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో గత 20 రోజుల నుండి బొప్పు వెంకటేష్,పోతురాజుల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోళ్ల కిషన్ స్మారక క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది.ఫైనల్ పోటీ వేములవాడ జట్టుకు నేరెళ్ల జట్టుకు మధ్య జరగగా వేములవాడ జట్టు విజయం సాధించింది.నేరెళ్ల జట్టు రన్నరప్‌గా నిలిచింది.విజయం సాధించిన జట్టుకు స్థానిక సిఐ రాంనర్సింహారెడ్డి చేతుల మీదుగా రూ.50 వేలు నగదు బహుమతితో పాటు శీల్డులను పంపిణీ చేశారు.రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ.25 వేలు నగదుతో పాటు శీల్డులను అందించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇంత పెద్ద టోర్నమెంట్‌ను ఒక గ్రామంలో నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు.క్రీడల ద్వారా




స్నేహభావం పెరుగుతుందని అన్నారు.తుది పోరులో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందేని మొగిలి స్థానిక నాయకులు కమలాకర్,శరత్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తా

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త :**

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పక్షాన కృషి చేస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ధర్మపురి మండలం గోవిండ్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ నేరెళ్ల ,గోవిండ్‌పల్లి,గ్రామాలకు సంబంధించి ఏదేని సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,గ్రామ సర్పంచ్



రాజయ్య,కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,బాలగౌడ్,మల్లేశం,రమేష్, పాల్గొన్నారు.

# కేసీఆర్ బార్ షాప్ పెట్టుకోవాలి

**- కేటిఆర్ మసీదు కట్టుకొని నమాజ్ చేసుకోవాలి**

**- ఉప్పల్ ప్రెస్‌మీట్‌లో బండి సంజయ్ వ్యాఖ్యలు**





**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఆదివారం కరీంనగర్ ఎంపి బండి సంజయ్ రైల్వే ఓవర్ బ్రిడ్జీ పనులను పర్యవేక్షించారు. బ్రిడ్జీ నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుందో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా బ్రిడ్జీ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను బండి సంజయ్ కోరారు. అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్ లో ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ.... కేటిఆర్ సిరిసిల్లలో మాట్లాడిన మాటలకు కౌంటర్ ఇచ్చారు. తాగి రాష్ట్రాన్ని నడిపిన కేసీఆర్ బార్ షాప్ పెట్టుకోవాలని, ఎప్పుడు ముస్లీం గురించి మాట్లాడే మసీదు కట్టుకుని ప్రతిరోజు నమాజ్ చేసుకోవాలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలం బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు రైతులకు, ప్రభుత్వానికి వారధిగా పని చేయాలి

**- ప్రతి రైతు సహకార సంఘ సభ్యుడై ఉండాలి**

**- సహకార సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి**

**- భారత హరిత పితామహుడు స్వామినాధన్ సహకార రంగం ఆర్థిక పరిపుష్టి**

**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్**





**కరీంనగర్, ప్రభాతవార్త:** రైతాంగం అభివృద్ధికి సహకార సంఘాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి రైతు సహకార సంఘంలో సభ్యుడై ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం చిగురుమాడి మండలంలో రేకొండ గ్రామంలో రేకొండడ హాలిక్ అండ్ శ్రమజీవి కో-ఆపరేటివ్ సొసైటీ 51వ స్వర్ణోత్సవాలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సహకార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుతో కలిసి రూ.4.60లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గోదాంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి రైతు సహకార సంఘంలో సభ్యులు కావాలని, సహకార సంఘాలు రైతులకు, ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని అన్నారు. సహకర సంఘాల బలోపేతానికి నాడు కాంగ్రెస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్, తాను మార్కెట్ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయంగా రాణించాలంటే సొసైటీ ద్వారా ముందుకు వస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. భారత హరిత పితామహుడు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాధన్ ఆహార వృద్ధిలో భారత దేశం ఎంతో పురోగతి సాధించారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సంఘ అధ్యక్షులు మండల కొమురయ్య, జిల్లా సహకార అధికారి రామాంజనేయులు, ఆర్డిఓ మహేశ్వర్, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్, ఎంపీపీ కె.వినీత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటీసీ గీకురు రవీందర్‌రావు, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ శోభ, సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ జనసమితిని కాంగ్రెస్‌లో విలీనం చేయబోము : ఎమ్మెల్సీ కొదండరాం

**- పివి జిల్లా ఏర్పాటుకు అందరు కలిసిరావాలి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ఆశయాలను నెరవేర్చడానికి ప్రజ ఉద్యమాల ద్వారా ఆవిర్భావించిన తెలంగాణ జనసమితి పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోమని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కొదండరాం స్పష్టం చేసారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కొదండరాం మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాసంఘాలను చీల్చిందని, ఘర్షణ వాతవరాణాన్ని నెలకొల్పిందని కొదండారం బిఆర్ఎస్ ప్రభుత్వ అప్రజస్వామిక, ప్రజావ్యతిరేక నిర్ణయాలపై తీవ్రంగా దుయ్యబట్టారు. 2014 తెలంగాణ ఆవిర్భావించిన సంవత్సరం బిఆర్ఎస్ పార్టీ దోరణి సంవత్సర కాలం గడిచిన తర్వాత మొన్న ఓడిపోయే వరకు ఆ పార్టీ తీరుతెన్నులను ప్రజలు గమనించారని, ఇంకా వారి రాజకీయ ఎత్తుగడలను అబద్దపు ప్రచారాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని కొదండరాం తేల్చిచెప్పారు. కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో నాటి హుజురాబాద్ పాత తాలుకా ప్రాంతాన్ని తెలంగాణ గడ్డకు వన్నె తెచ్చిన స్వర్గీయ మాజీ ప్రధాని పివి నర్సింహరావు పేరున జిల్లా ఏర్పాటు చేయవల్సిన అవసరం ఎంతైన ఉందని, జిల్లాకు కావాల్సిన అన్ని రకాల యోగ్యతలు ఈ ప్రాంతానికి ఉన్నాయని కొదండారం అభిప్రాయపడ్డారు. 8ఏండ్లుగా జరుగుతున్న ఈ ప్రజాపోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని ఆయన అన్నారు. పివి నర్సింహరావు భూ సంస్కరణలు దానికి ఆయన ఆధ్యుడని, దాని మూలంగా ఈ రోజు అన్ని వర్గాల, కులాల ప్రజల చేతుల్లో భూమి సాగవతున్నదని కొదండరాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి వందరోజులైన గడవకముందే బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారని, దానికి ప్రధాన కారణం ఆధికార దాహమే అని అన్నారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పైసలతోనే ఏమైన చేస్తామనే అహంభావంతో నాయకుల్లో నేటికి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, ప్రజాస్వామిక పాలన అందజేయడమే లక్ష్యంగా ప్రజలకు జవాబుదారి తనంగా ముందుకు అడుగులు వేస్తామని కొదండరా స్పష్టం చేసారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నాకు గుర్తింపు ఉందని, దానికి కొత్తగా ఎమ్మెల్సీ బాధ్యతలు వచ్చాయని, ప్రజా సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం సహకరిస్తామన్నారు. ఈ విలేకరలు సమావేశంలో న్యాయవాది ముక్కెర రాజు, పొడిశెట్టి వెంకట్రాజంలతో పాటు పలువురు జెఎసి నేతలు పాల్గొన్నారు.

## అంతర్గాం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి

# రూ.25 లక్షల నిధులు మంజూరు

**నిధులు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ**

**రూ.25 లక్షలు మంజూరు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరిందని,నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ ఈనెల 25న లేఖ రాసారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ లేఖలో పేర్కొన్నారు.అంతర్గాం గ్రామ పంచాయతీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ ప్రొసిడింగ్స్ జారీ చేశారు.గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డికి అంతర్గాం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ ఉంది. సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, తులా భారం తలనీలాలు కోడె మొక్కులు చెల్లించుకొని క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తల్తెకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# వేసవి దృష్ట్యా త్రాగునీటి కొరత లేకుండా చర్యలు

**సర్పంచ్‌ల పదవీ కాలం 31తో ముగియనుంది**

**ప్రజల ఇబ్బందులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**





**చిగురుమామిడి, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెల 31తో ముగుస్తుందని, గ్రామాల్లో ప్రజా సమస్యలు, ఇబ్బందులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని, రానున్న వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వీరు చిగురుమామిడి మండలంలో ఆదివారం రోజున వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, భూమి పూజలు చేశారు. ఇందులో భాగంగా రేకొండలో 4.60లక్షల వ్యయంతో నిర్మించిన రేకొండ హాలిక్ అండ్ శ్రమజీవి కో ఆపరేటీవ్ సొసైటీ నూతన గోదాం నిర్మాణం ప్రారంభోత్సవం, 20 లక్షల వ్యయంతో నిర్మించిన సీతారాంపూర్ గ్రామపంచాయితీ కార్యాలయ భవనం, 5కోట్ల వ్యయంతో సీతారాంపూర్ నుండి పర్లపల్లి వరకు రోడ్డు పనులు, 1.60 కోట్లతో రామంచ నుండి ముదిమాణిక్యం వరకు పంచాయితీరాజ్ రోడ్డు నిర్మాణం, గునుకులపల్లిలో 20లక్షల వ్యయంతో నిర్మాణమైన పంచాయితీ కార్యాలయం, ఇందుర్తి నుండి ఒగులాపూర్ వరకు 1.60కోట్లతో నిర్మించబోయే రోడ్డు పనులు, చిన్న ముల్కనూర్‌లో 5లక్షల వ్యయంతో నిర్మించబోయే యాదవ సంఘ భవన నిర్మాణం, ఇందుర్తిలో నిర్మాణం పూర్తి అయిన పల్లె దవాఖాన (హెల్త్ సబ్ సెంటర్), గాగిరెడ్డిపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామపంచాయితీ కార్యాలయ ప్రారంభోత్సవ పనులు మంత్రి చేతుల మీదుగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పల్లె దవాఖాన సేవల్ని ప్రజలు నిరంతరం వినియోగించుకోవాలని, సర్పంచ్‌ల చిరకాల కోరిక గ్రామపంచాయితీ కార్యాలయ భవనాల నిర్మాణ ప్రారంభోత్సవాలు చేసుకోవడం ఆనందంగా ఉన్నదని, ప్రతి గ్రామ సర్పంచ్ ఎన్ని ఇబ్బందులు ఉన్నా గ్రామాన్ని పట్టుకొని అభివృద్ధి లక్ష్యంగా పనిచేశారని అభినందిస్తూ ఆయా గ్రామాల సర్పంచ్‌లను శాల్వాతో మంత్రి సన్మానం చేశారు. భవిష్యత్‌లో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేయటానికి నిరంతరం కృషి చేస్తానని, మంత్రిగా నాకు అవకాశం రావడం మరింత బాధ్యత పెరిగిందని, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన మీకూ పలానా మంత్రి అనే విధంగా హుస్నాబాద్ నియోజక వర్గానికి పేరు తీసుకు వస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, పీఆర్ డీఈ రవిప్రసాద్, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.